తొలివార్త

RNI : TGTEL/25/A0357

ప్రజా గళం మా కలం.....

www.tolivaartha.com

తెలుగు దిన పత్రిక

www.epaper.tolivaartha.com

best deal

HEALTH & WEALTH

"అవకాశాలను సృష్టించడం, ఆరోగ్యకరమైన భవిష్యత్తును నిర్మించడం."

We create opportunities | 9640707117 (What's up only)


ప్రచురణ : రంగారెడ్డి ఎడిటర్ : లింగాల నరేందర్ గౌడ్ సంపుటి : 02 సంచిక : 199 బుధవారం 25 - 11 - 2026 వెల : 4/- పేజిలు : 08

Published From : Rangareddy , Circulated at : Hyderabad, Medchal, Malkajgiri, Suryapet, Nalgonda, Jangaon Khammam, Mahaboobnagar, Narayanpet, Warangal , Mancherial

మహిళలకు రేవంత్ సర్కార్ కోటి మంది

మహిళలకు కోటి చీరలు

- నవంబర్ 26న అచ్చంపేటలో పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి
- రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ
- గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల మంది మహిళలకు లబ్ధి
- తెలంగాణ చేనేత కార్మికులతోనే చీరల తయారీ
- ఆకర్షణీయమైన చిలుకపచ్చ రంగులో ప్రత్యేక డిజైన్
- రేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లో 18 ఏళ్లు నిండిన మహిళలకు అర్హత



తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 24 :

తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనుంది. ఈ నెల 26వ తేదీన అచ్చంపేటలో పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు.తెలంగాణ ప్రభుత్వం కోటి మంది మహిళలకు కోటి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేయనుంది. ఈ నెల 26వ తేదీన అచ్చంపేటలో పంపిణీని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా చీరల పంపిణీ చేయనున్నారు. దీని ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో 65 లక్షలు.. పట్టణ ప్రాంతాల్లో 35 లక్షల మంది మహిళలకు లబ్ధి చేకూరనుంది. ఆకర్షణీయమైన చిలుకపచ్చ రంగులో ప్రత్యేకంగా చీరలను కాంగ్రెస్ సర్కార్ తయారీ చేసింది.95 లక్షల పాలిస్టర్.. 5 లక్షల పాలీకాటన్ చీరలను రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేయనుంది. తెలంగాణలోని నేత కార్మికులతోనే ఈ చీరలను సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తయారీ చేసింది. ఇందుకోసం రేషన్ కార్డు ఉన్న కుటుంబాల్లో 18 ఏళ్లు నిండిన మహిళలను అర్హులుగా ప్రకటించింది. ఆధార్, ఆహార భద్రత కార్డు వివరాలతో ఈ చీరలను పంపిణీ చేయనుంది. ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా లబ్ధిదారుల వివరాలను నమోదు చేయనుంది. ఈ మేరకు జిల్లా కలెక్టర్లు, ఇన్‌చార్జి మంత్రుల ఆధ్వర్యంలో పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రభుత్వం చేపట్టనుంది.

నేటి నుంచి హైదరాబాద్‌లో

కిషన్ రెడ్డి భారీ పాదయాత్ర



- హైదరాబాద్‌లో నేటి నుంచి మూడు రోజుల పాటు 'నషా ముక్త భారత్' పాదయాత్ర
- అంబర్‌పేట్ నుంచి జూబ్లీహిల్స్ వరకు 30 కిలోమీటర్ల మేర సాగనున్న ప్రచార ర్యాలీ
- డ్రగ్స్ బారినపడి యువత భవిష్యత్తు నాశనం కావద్దన్న కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 24 :

దేశ యువతను పెనుభూతంలా వేధిస్తున్న డ్రగ్స్ మహమ్మారిని తరిమికొట్టేందుకు కేంద్ర - మిగతా 2 లో



తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా

గ్లోబల్ సమ్మిట్


- రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు
- భారత్ ఫ్యూచర్ సిటీలో సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన శ్రీధర్ బాబు
- డిసెంబర్ 7 నుంచి 9 వరకు జరగనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026
- సమ్మిట్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి ఆదేశం

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 24 :

హైదరాబాద్ శివారులోని భారత్ ఫ్యూచర్ సిటీలో త్వరలో జరగనున్న - మిగతా 2 లో

యువత మత్తు పదార్థాలకు

దూరంగా ఉండాలి



- ప్రధానమంత్రి నరేంద్ర మోదీ
- దేశ యువత ఎలాంటి వ్యసనాలకు లోనుకాకూడదని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు
- యువత మాదకద్రవ్యాల బారిన పడితే, వారి కుటుంబాల కలలు ఛిద్రమవుతాయని పేర్కొన్నారు

తొలివార్త,ఢిల్లీ, నవంబర్ 24 :

దేశ యువత ఎలాంటి వ్యసనాలకు లోనుకాకుండామత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని ప్రధాని నరేంద్ర మోదీ ఆకాంక్షించారు. సిక్కుల మొదటి గురువు శ్రీ గురు నానక్ దేవ్ జయంతి సందర్భంగా దిల్లీలోని లోక్ నివాస్‌లో జరిగిన 'శబద్ కీర్తన' కార్యక్రమంలో ప్రధాని సోమవారం పాల్గొన్నారు. దేశం కోసం, సంస్కృతి కోసం సర్వస్వం త్యాగం చేసే స్ఫూర్తికి యావత్ సిక్కు - మిగతా 2 లో

గోదావరి పుష్కరాలు-2027 లోగో, ట్యాగ్‌లైన్ పోటీలు

- మొదటి బహుమతి విజేతకు రూ.1 లక్ష నగదు పురస్కారం
- రెండు, మూడు బహుమతులకు రూ.50 వేలు, రూ.25 వేలు
- ఎంట్రీలు పంపేందుకు నవంబర్ 30 వరకు గడువు
- ప్లాస్టిక్ రహితంగా పుష్కరాల నిర్వహణకు ప్రణాళికలు

తొలివార్త, హైదరాబాద్, నవంబర్ 24 :

గోదావరి పుష్కరాలు-2027ను కుంభమేళా స్థాయిలో అత్యంత వైభవంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం భారీ సన్నాహాలు ప్రారంభించింది. ఇందులో భాగంగా పుష్కరాల విశిష్టతను చాటే అధికారిక లోగో.. ఆకర్షణీయమైన ట్యాగ్‌లైన్ రూపకల్పన కోసం ప్రత్యేక పోటీలను ప్రకటించింది. హైదరాబాద్ మాసబ్‌ట్యాంక్‌లోని జేఎన్ఏఎఫ్ఏ విశ్వవిద్యాలయంలో - మిగతా 2 లో



ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను

రోడ్డున పడేస్తే మూడేళ్ల జైలు




- కేరళం సీఎం సంచలన నిర్ణయం
- అసెంబ్లీలో నూతన చట్టం ఆమోదించిన కేరళం ప్రభుత్వం
- వృద్ధుల కోసం ప్రత్యేక శాఖను తెచ్చిన తొలి రాష్ట్రంగా కేరళం
- గవర్నర్ ఆమోదం రాగానే నిబంధనలు పక్కాగా అమలు
- పతనపురంలో రూ.20 కోట్లతో వృద్ధుల కోసం 'పితృమందిరం'
- భవన నిర్మాణానికి నిధులు అందించిన లులు గ్రూప్ అధినేత

తొలివార్త,కేరళ , నవంబర్ 24 :

తల్లిదండ్రుల నుంచి ఆస్తులు రాయించుకుని, ఆ తర్వాత వారిని పట్టించుకోకుండా గాలికొదిలేసే పిల్లలకు కేరళం ప్రభుత్వం గట్టి హెచ్చరిక జారీ చేసింది. అలాంటి బాధ్యతారహిత సంతానానికి - మిగతా 2 లో

చేతులకు బేడీలు వేసి తీసుకొస్తాం

- » షేక్ హసీనాకు బంగ్లాదేశ్ తీవ్ర హెచ్చరిక
- » విమానం పంపాలన్న హసీనా డిమాండ్ పిచ్చితనమన్న ప్రాసిక్యూటర్
- » హసీనా అప్పగింతపై భారత్‌తోనే చర్చిస్తామన్న బంగ్లా ప్రధాని సలహాదారు
- » డిసెంబర్ 16న తిరిగొచ్చేందుకు హసీనా పట్టుతో సరిహద్దుల్లో ఉద్రిక్తత



సముద్రంలో ఉప్పాడ

మత్స్యకారులు గల్లంతు



- బంగ్లాదేశ్, మయన్మార్‌లకు సమాచారం
- కాకినాడ జిల్లా ఉప్పాడ సుబ్బంపేట మత్స్యకారులు సముద్రంలో గల్లంతయ్యారు
- పది రోజులుగా ఆచూకీ లేకపోవడంతో నేవీ, కోస్ట్‌గార్డ్ సమన్వయంతో గాలింపు ముమ్మరం చేశారు
- ఈ నెల 11న సముద్రంలో వేటకు వెళ్లిన సుబ్బంపేట వాసులు
- నవంబర్ 14 తర్వాత కుటుంబ సభ్యులతో తెగిపోయిన ఫోన్ సంబంధాలు
- గత 10 రోజులుగా ఆచూకీ లేకపోవడంతో కుటుంబాల్లో తీవ్ర ఆందోళన

తొలివార్త,కాకినాడ, నవంబర్ 24 :

కాకినాడ జిల్లాలో మత్స్యకారుల గల్లంతు ఘటన ఆందోళన కలిగిస్తోంది. ఉప్పాడ సమీపంలోని సుబ్బంపేటకు చెందిన మత్స్యకారులు చేపల వేటకు వెళ్లి సముద్రంలో గల్లంతయ్యారు. గత పది రోజులుగా వారి నుంచి ఎలాంటి సమాచారం లేకపోవడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. బాధిత మత్స్యకారుల ఆచూకీని గుర్తించేందుకు ప్రభుత్వం తక్షణమే రంగంలోకి దిగింది. సముద్రంలో గాలింపు చర్యలను ముమ్మరం చేయాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు.ఉప్పాడ - మిగతా 2 లో



బంగాళాఖాతంలో

ద్రోణి ప్రభావం

- ఏపీలో నేడు కూడా వర్షాలు
- ఏపీలో రానున్న నాలుగు రోజులు వర్షాలు
- పిడుగులు పడే అవకాశం ఉండటంతో అధికారుల హెచ్చరిక
- ఉరుముల సమయంలో చెట్ల కింద ఉండవద్దని సూచన

తొలివార్త,అమరావతి, నవంబర్ 24 :

బంగాళాఖాతంలో ఏర్పడిన ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్‌లో రానున్న నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ విపత్తుల నిర్వహణ సంస్థ - మిగతా 2 లో

శాంతిభద్రతలకే మొదటి ప్రాధాన్యత

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా
- పలు ప్రాంతాల్లో అదనపు బలగాలు
- పంచాయితీ ఎన్నికలకు ఏర్పాట్లపై కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులతో ఎస్ఈసీ పునేఠా సమీక్ష
- ఏకగ్రీవాల కారణంగా బలగాలు అదనంగా ఉంటాయన్న ఎస్ఈసీ పునేఠా



తొలివార్త,అమరావతి, నవంబర్ 24 :

పంచాయతీ ఎన్నికల్లో శాంతి భద్రతల పరిరక్షణ తమ మొదటి ప్రాధాన్యత అని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠా స్పష్టం చేశారు. సమస్యాత్మక ప్రాంతాలలో అదనపు బలగాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మూడు దశల గ్రామపంచాయితీ ఎన్నికలకు ఏర్పాట్లపై కలెక్టర్లు, ఎస్పీలు, ఇతర జిల్లా అధికారులతో ఎస్ఈసీ సమీక్ష నిర్వహించారు. ఏకగ్రీవాల కారణంగా బలగాలు అదనంగా ఉంటాయని చెప్పారు. డీజీపీ కార్యాలయం నుంచి సైతం బలగాలు వస్తాయని తెలిపారు. పలు జిల్లాల్లో సమస్యలు ఎక్కువ ఉన్నాయని అలాంటి సమస్యాత్మక ప్రాంతాలలో అదనపు బలగాలు ఉంటాయని అన్నారు.రాష్ట్రవ్యాప్తంగా మొదటి దశలో ఏకగ్రీవాలు 15 నుంచి 20 శాతం జరుగుతాయని అనుకుంటే 19 శాతం వరకూ జరిగిందని ఎస్ఈసీ చెప్పారు. గుంటూరు జిల్లాలో ఒక అభ్యర్థిని నాలుగు సార్లు అడ్డుకున్నారని స్పష్టం చేశారు. వచ్చిన ప్రతి ఫిర్యాదు డీజీపీకి పంపించామని చర్యలు తీసుకుంటున్నారని వివరించారు. ఎక్కడా బలవంతంగా ఏకగ్రీవాలు జరగకూడదని చెప్పామని ఎస్ఈసీ అనిల్ చంద్ర పునేఠా తెలిపారు.తొలి దశలో 3949 గ్రామ పంచాయతీలకు ఎన్నికలు - మిగతా 2 లో

సంపాదకీయం

దోపిడీ రూపం మారింది.. సారంలో కాదు!

డిజిటల్ భూస్వాములు.. క్లౌడ్ పాలేర్లు!' శీర్షికతో నవంబర్ 10న ఎం.కె.కుమార్ రాసిన వ్యాసంలో ఆయన చెప్పిన విషయాలు భూస్వాములకూ, పాలేర్లకూ సంబంధించినవి కావు. ఆన్లైన్‌లో వర్తకం చేసే పెట్టుబడిదారులను 'డిజిటల్ భూస్వాములు' అనీ, వినియోగదారులను 'క్లౌడ్ పాలేర్లు' అనీ ఒక సంస్కరణవాద ఆర్థికవేత్త ప్రతిపాదించిన పదాలను పొరపాటుగా ఉపయోగించారు. అందువల్లనే, ఇప్పుడున్నది 'కొత్త దోపిడీ వ్యవస్థ' అని, 'అస్థిరమైన కొత్త కార్మికవర్గం ఆవిర్భవించింది' అనీ కొన్ని పొరపాటు అభిప్రాయాలు వ్యక్తం చేశారు.ఏ వస్తువు కొనాలి? అన్న స్వేచ్ఛ కొనుగోలుదారులకు గతంలో ఉండేదనీ, ఆన్లైన్ వ్యాపారం వచ్చాక ఆ స్వేచ్ఛపోయిందన్నారు వ్యాసకర్త. అది కరెక్టు కాదు. అప్పుడైనా ఇప్పుడైనా ఏ వస్తువు కొనాలనే స్వేచ్ఛ కొనుగోలుదారులకు లేదు. పెట్టుబడిదారులు ఏ సరుకులు తయారు చేయిస్తారో, ఏ సరుకుల గురించి ప్రకటనలు విరివిగా ఇస్తారో, దానికి లోబడే కొనుగోళ్లు జరుగుతాయి. కాకపోతే, అప్పుడు షాపులకు వెళ్లి కొనుక్కోవడం ఉండేది, ఇప్పుడు ఆన్లైన్‌లో కొనుక్కునే పద్ధతి కూడా వచ్చింది.'ఇప్పుడున్నది సంప్రదాయ పెట్టుబడి కాదు, అది క్లౌడ్ క్యాపిటల్' అన్నారు వ్యాసకర్త. ఈ 'క్లౌడ్ క్యాపిటల్' అనేది, సరుకుల్ని తయారు చేయించడానికి పెట్టే 'పారిశ్రామిక' పెట్టుబడి కాదు. 'పెట్టుబడి' గ్రంథంలో మార్క్సు ప్రస్తావించిన 'వర్తక పెట్టుబడి' తప్ప, వేరుకాదు. వర్తక లావాదేవీలు షాపుల్లో జరుగుతున్నాయా, ఆన్లైన్‌లో జరుగుతున్నాయా అన్నదే తేడా. కుమార్ ప్రస్తావించిన కంపెనీలన్నీ వర్తక పెట్టుబడిదారీ కంపెనీలే. ఆన్లైన్‌లో వర్తకం చేసే కంపెనీల యజమానుల్ని 'డిజిటల్ భూస్వాములు' అనకూడదు. 'డిజిటల్ వర్తక పెట్టుబడిదారులు' అనాలి. ఆ కంపెనీలు 30--40శాతం కమీషన్ లాక్కుంటాయన్నారు. అవును మరి, పెట్టుబడిదారీ ఆర్థిక విధానంలో అది సహజం. సరుకులు తయారు చేయించిన పారిశ్రామిక పెట్టుబడిదారులు, తమ సరుకుల్ని తామే అమ్ముకునే ఏర్పాటు లేనప్పుడు, ఆ సరుకుల్ని అమ్మిపెట్టమని వర్తక పెట్టుబడిదారులకు ఇస్తారు. ఆ వర్తక పెట్టుబడిదారీ కంపెనీలు ఆ సరుకుల్ని వాటి పూర్తి విలువలకే అమ్మి, అలా అమ్మినందుకు కమీషన్ మినహాయించుకుని, మిగతాది సరుకు యజమానులకు ఇస్తాయి. ఇది పెట్టుబడిదారీ విధానం పుట్టినప్పటినించీ ఉన్నదే. తేడా ఏమంటే ఆన్లైన్ అనే కొత్త రూపమే. ఇంకా, వర్తక కమీషన్ అనేది 'మధ్యయుగాల నాటి భూస్వామి రైతుల నుంచి వసూలు చేసే శిస్తు' లాంటిదే' అని కుమార్ పొరపాటుపడ్డారు. ఏ శ్రమా చేయకుండా కౌలురైతుల నుంచి భూస్వామి లాగేది 'శిస్తు' కాదు. భూమి కౌలు. భూమి యజమాని ప్రభుత్వానికి చెల్లించే దానిని 'శిస్తు' అంటారు. అమెజాన్ వంటి ఆన్లైన్ వర్తక కంపెనీలకు చిన్న స్థాయి సరుకు పెట్టుబడిదారులు చెల్లించేది సామంతులు చెల్లించే కప్పం లాంటిది అని కుమార్ చాలా పొరపాటుగా పోల్చారు. అది 'వర్తక కమీషన్'.కుమార్ తెచ్చిన ఇంకో పెద్ద తప్పు పోలిక ఏమిటంటే, కోట్లాదిమంది వినియోగదారులను 'క్లౌడ్ పాలేర్లు' అనడం. ఇంటర్నెట్ ముందు ఎన్ని వేల గంటలు గడిపినా, ఎన్ని వేల వీడియోలు చూసినా, ఏ సరుకూ తయారుకాదు. సరుకు తయారీకి కొన్ని ఉత్పత్తి సాధనాలూ, కొంత శ్రమా కావాలి. వినియోగదారులు ఏ సాధనాలతో, ఏ శ్రమ చేసి, ఏ సరుకును తయారుచేస్తున్నట్టు? ఇలా భావించడం అంటే, పెట్టుబడిదారీ ఉత్పత్తి విధానానికి సంబంధించి, మార్క్సు చెప్పినదానిని సరిగా గ్రహించలేదని అర్థం.పెట్టుబడిదారుల రాబడి రేటు పెరగడాన్ని అర్థం చేసుకోవడానికి, కుమార్ ఇచ్చిన ఉదాహరణ పూర్తిగా తప్పు. ఒక కంపెనీ యజమానికి, స్టాక్ మార్కెట్లో తన కంపెనీ షేర్ల విలువ పెరగడం వల్ల వచ్చిన డబ్బు తన దగ్గర పనిచేసే కార్మికుల నుంచి సంపాదించిన అదనపు విలువ కాదు. అది షేర్లు కొన్నవారి డబ్బు. దానిని మార్క్సు 'కల్పిత పెట్టుబడి' అన్నాడు. ఆ కంపెనీ యజమాని, ఆ కల్పిత పెట్టుబడిని, కొత్త ఉత్పత్తి కార్యంలో పెడితే, దాని ద్వారా కొత్త అదనపు విలువను సంపాదించవచ్చును. అది వేరే సంగతి. "ఇంతటి బహిరంగ దోపిడీ జరుగుతున్నప్పుడు ప్రభుత్వాలు ఏం చేస్తున్నాయి?" అని ఒక అమాయకపు ప్రశ్న వేశారు కుమార్. జవాబు చాలా సింపుల్. ఇవి పెట్టుబడిదారీ వర్గ ప్రయోజనాలను రక్షించే ప్రభుత్వాలు గనక! ఒక ఆర్థికవేత్త చేసిన విశ్లేషణను ప్రస్తావించి, 'నేటి సమాజంలో కొత్త వర్గం పుట్టుకొచ్చిందని' కుమార్ అమాయకంగా చెపుతున్నారు. ఉద్యోగ భద్రత లేని స్థితి వల్ల నిరంతరం ఏర్పడుతున్న నిరుద్యోగుల్నీ, పార్ట టైం ఉద్యోగుల్నీ, ఇంకా అలాంటివారిని ఉదాహరణలుగా చూపారు. ఇది 'కొత్త వర్గం' కానేకాదు. పెట్టుబడిదారీ విధానం ఎప్పటికప్పుడు, కార్మికులలో ఒక భాగాన్ని నిరుద్యోగంలోనో, చిరుద్యోగంలోనో ఉంచుతుందనీ, వారిని 'అదనపు జనాభా'గా పెట్టుబడిదారులు భావిస్తారనీ మార్క్సు ఏనాడో చెప్పాడు. వాళ్లకే, ఈనాటి కొత్త ఆర్థికవేత్తలు కొత్త పేర్లు పెడతారు. వ్యాసకర్త భావిస్తున్నట్టు, ఇప్పుడున్నది 'కొత్త దోపిడీ వ్యవస్థ' కాదు. దాని రూపమే మారింది తప్ప, సారం ఏమీ మారలేదు. దాన్ని సమూలంగా మార్చడానికి, మార్క్సు చూపిన మార్గాన్ని మించి, "కొత్త తరహా పోరాటమార్గం" ఏదీ లేదు.

సముద్రంలో ఉప్పాడ మత్స్యకారులు గల్లంతు



మొదటిపేజీ తరువాయి - సుబ్బంపేటకు చెందిన ఆరుగురు మత్స్యకారులు ఈ నెల 4న చేపల వేట కోసం సముద్రంలోకి వెళ్లారు. ఈ నెల 14వ తేదీ వరకు వారు ఫోన్ ద్వారా తమ కుటుంబసభ్యులకు అందుబాటులోనే ఉన్నారు. అయితే ఆ తర్వాత నుంచి వారితో పూర్తిగా సంబంధాలు తెగిపోయాయి. అప్పటి నుంచి ఇప్పటివరకు అంటే గత పది రోజులుగా వారి నుంచి ఎలాంటి సమాచారం అందలేదు. దీంతో మత్స్యకార కుటుంబాల్లో తీవ్ర భయాందోళనలు నెలకొన్నాయి.మత్స్యకారులు ప్రయాణిస్తున్న బోటు ఒడిశాలోని పారాదీప్ తీరానికి సుమారు 200 కిలోమీటర్ల దూరంలో అదృశ్యమైనట్లు ప్రాథమిక సమాచారం అందుతోంది. ఇటీవల సంభవించిన తుపాను ప్రభావంతో సముద్రం అల్లకల్లోలంగా మారింది. ఈ క్రమంలో గాలులు, అలల ధాటికి బోటు దారి తప్పి ఇతర దేశాల సముద్ర జలాల్లోకి కొట్టుకుపోయి ఉండొచ్చన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఈ కోణంలోనే అధికారులు తక్షణమే అప్రమత్తమయ్యారు. పొరుగు దేశాలైన బంగ్లాదేశ్, మయన్మార్ అధికారులకు కూడా గల్లంతైన మత్స్యకారుల వివరాలతో సమాచారం పంపించారు.మత్స్యకారుల ఆచూకీని వీలైనంత త్వరగా గుర్తించేందుకు భారీ స్థాయిలో గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి. భారత నౌకాదళం (నేవీ), కోస్ట్‌గార్డ్ అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు వెల్లడించారు. కాకినాడ, పారాదీప్ కోస్ట్‌గార్డ్ బృందాలతో పాటు చెన్నైలోని ఎంఆర్‌సీసీ సమన్వయంతో సముద్రంలో ముమ్మరంగా గాలింపు నిర్వహిస్తున్నాయి.మత్స్యకారుల ఆచూకీ తెలియక కుటుంబసభ్యులు ఆందోళన చెందుతున్నప్పటికీ, ఓ సానుకూల అంశం కాస్త ఊరటనిస్తోంది. వేటకు వెళ్లిన సమయంలో బోటులో 1,500 లీటర్ల డీజిల్ నిల్వ ఉందని కుటుంబసభ్యులు వెల్లడించారు. అంతేకాకుండా వారికి 30 రోజులకు సరిపడా ఆహార నిల్వలు కూడా ఉన్నాయని తెలిపారు. దీంతో వారు సముద్రంలో ఎక్కడ ఉన్నా సురక్షితంగానే ఉంటారన్న నమ్మకం బలపడుతోంది. గల్లంతైన మత్స్యకారులు కచ్చితంగా క్షేమంగా తిరిగి వస్తారన్న ఆశాభావాన్ని మంత్రి అచ్చెన్నాయుడు వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు.

బంగాళాఖాతంలో ద్రోణి ప్రభావం

మొదటిపేజీ తరువాయి - వెల్లడించింది. వర్షాలతో పాటు కొన్ని ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, పిడుగులు పడే ప్రమాదం ఉందని హెచ్చరించింది. ఈ నేపథ్యంలో ప్రజలు, రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఏపీలో ఇవాళ పలు ప్రాంతాల్లో వర్షాలు కురిశాయి. ప్రకాశం జిల్లా ఒంగోలులో రోడ్లపై మోకాలి లోతున నీరు నిలిచింది. నెల్లూరులోనూ వర్షపాతం నమోదైంది.వాతావరణ శాఖ వివరాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతం నుంచి పశ్చిమ మధ్య బంగాళాఖాతం వరకు తూర్పు గాలుల ద్రోణి విస్తరించి ఉంది. దీని ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా వాతావరణంలో మార్పులు చోటుచేసుకున్నాయి. రానున్న 24 గంటల్లో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉంది. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, మార్కాపురం, ప్రకాశం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే వీలుంది. వీటితో పాటు మిగిలిన జిల్లాల్లోనూ అక్కడక్కడ చెదురుమదురు జల్లులు పడే అవకాశముందని అధికారులు తెలిపారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న ఈ మార్పుల దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులు వీచే సమయంలో ప్రజలు ఎవరూ చెట్ల కింద, విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్ల సమీపంలో ఉండవద్దని స్పష్టం చేసింది. పొలాల్లో పనిచేసే రైతులు, వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు వర్షం పడే సమయంలో సురక్షితమైన భవనాల్లో ఆశ్రయం పొందాలని విజ్ఞప్తి చేసింది. అత్యవసరమైతే తప్ప వర్షం, పిడుగుల సమయంలో బయటకు రావద్దని సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు, అధికారులు ఎప్పటికప్పుడు తాజా వాతావరణ హెచ్చరికలను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని అధికారులు కోరారు.

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

మొదటిపేజీ తరువాయి - సంప్రదాయం మారుపేరుగా నిలిచిందని ప్రధాని కొనియాడారు. దేశం వందల ఏళ్లు వలసవాద పాలనలో కష్టాలు ఎదుర్కొన్నప్పుడు, దేశ రక్షణ అనే జ్యోతిని మన గురువులు ఆరిపోకుండా సజీవంగా ఉంచారని చెప్పారు. ఇప్పుడు వికసిత్ భారత్ లక్ష్యాన్ని కూడా మన గురువుల స్ఫూర్తి, వారి ఆదర్శాలతో చేరుకోగలమని మోదీ విశ్వాసం వ్యక్తం చేశారు."నేడు మన సమాజంలో డ్రగ్స్ అనేది ఒక సవాలు ఉంది. దేశంలోని యువత వ్యసనాలకు దూరంగా ఉండాలి. దేశంలోని ప్రతి యువకుడు మత్తు నుంచి విముక్తి పొందాలి. వారు తమ కలలను సాకారం చేసుకోవాలి. కష్టపడి చదువుకుని, ముందుకు సాగాలి. తమ కుటుంబాలకు, దేశానికి గర్వకారణంగా నిలవాలి. ఈ ప్రయత్నంలో కుటుంబాలకు చాలా కీలక పాత్ర ఉంది. యువత మాదకద్రవ్యాల బారిన పడితే, అతడి జీవితంతోపాటు తమ కుటుంబాల కలలు ఛిద్రమవుతాయి. మన సమాజం, మన గురుద్వారాలు, మన సామాజిక సంస్థలు అన్నీ కలిసికట్టుగా యువతకు సరైన దిశానిర్దేశం చేయగలవు" అని మోదీ పేర్కొన్నారు.కాగా, 2029 నాటికి భారత్‌ను డ్రగ్స్ రహిత దేశంగా తీర్చిదిద్దేందుకు కేంద్రం సంకల్పించింది. ఈ మేరకు 'నషా ముక్త్ యువా ఫర్ వికసిత్ భారత్' పేరుతో దేశవ్యాప్తంగా కార్యక్రమాలు నిర్వహించనుంది. ఈ క్రమంలో రానున్న 100 ఆదివారాల్లో పాఠశాలలు, కళాశాల్లలో డ్రగ్స్ రహిత కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా తెలంగాణలో ఈనెల 25, 26, 27 తేదీల్లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో 'నషాముక్త్ భారత్' ర్యాలీ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ర్యాలీలో రాజకీయలకు అతీతంగా నాయకులు, సినీ ప్రముఖులు, యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.ం

గోదావరి పుష్కరాలు-2027 లోగో, ట్యాగ్‌లైన్ పోటీలు

మొదటిపేజీ తరువాయి - మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్‌లతో పాటు పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి ఈ పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. విశ్వవిద్యాలయ ప్రాంగణంలో నిర్వహించిన ప్రత్యేక వర్క్‌షాప్‌లో విద్యార్థులు, అధికారులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటీల్లో గెలుపొందిన ఉత్తమ డిజైనర్లకు ప్రభుత్వం ఆకర్షణీయమైన నగదు పురస్కారాలను ప్రకటించింది. మొదటి బహుమతి కింద రూ. 1 లక్ష, రెండో బహుమతిగా రూ. 50 వేలు, మూడో బహుమతిగా రూ. 25 వేలు అందజేయనున్నారు. కళాకారులు, విద్యార్థులు, డిజైనర్లతో పాటు సాధారణ ప్రజలు సైతం ఈ పోటీల్లో పాల్గొనవచ్చు. ఆసక్తి ఉన్నవారు తమ ఎంట్రీలను ఈ నెల 30వ తేదీలోపు godavaripushkaralutg@gmail.com అనే ఈమెయిల్‌కు పంపాల్సి ఉంటుంది. తెలంగాణ సంస్కృతి, గోదావరి నది పవిత్రత, ఆధ్యాత్మిక వైభవం ఉట్టిపడేలా లోగో, ట్యాగ్‌లైన్‌లను తీర్చిదిద్దాలని నిపుణులు సూచించారు. ఎంపికైన లోగో, ట్యాగ్‌లైన్‌ను పుష్కరాల ప్రచారంలో అధికారికంగా విస్తృతంగా వినియోగించనున్నారు. పన్నెండేళ్లకు ఒకసారి వచ్చే ఈ పవిత్ర పుష్కరాలకు దేశవిదేశాల నుంచి కోట్లాది మంది భక్తులు తరలిరానున్నారు. బాసర, ధర్మపురి, కాళేశ్వరం, భద్రాచలం, కోటిలింగాల వంటి ప్రధాన పుణ్యక్షేత్రాలతో పాటు తీర ప్రాంతాల్లోని ఘాట్ల ఆధునికీకరణ, విస్తరణ పనులపై ప్రభుత్వం ఇప్పటి నుంచే కసరత్తు మొదలుపెట్టింది. రవాణా, పారిశుద్ధ్యం, భద్రతా ఏర్పాట్లను పకడ్బందీగా సమన్వయం చేస్తూ, పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ రహిత పుష్కరాలుగా నిర్వహించేందుకు ప్రత్యేక కార్యాచరణను రూపొందిస్తోంది.

ఆస్తులు తీసుకొని తల్లిదండ్రులను రోడ్డున పడేస్తే మూడేళ్ల జైలు

మొదటిపేజీ తరువాయి - ఏకంగా మూడేళ్ల జైలు శిక్ష విధించేలా కొత్త చట్టాన్ని తీసుకొచ్చినట్లు కేరళం ముఖ్యమంత్రి వి.డి. సతీశన్ సంచలన ప్రకటన చేశారు. సీనియర్ సిటిజన్ల సంరక్షణ, హక్కుల పరిరక్షణ కోసం రాష్ట్ర అసెంబ్లీ అక్టోబర్‌లో ఆమోదించిన నూతన బిల్లులో ఈ కీలక నిబంధనను చేర్చినట్లు స్పష్టం చేశారు. కొల్లం సమీపంలోని పతనపురంలో గల గాంధీభవన్‌లో రూ.20 కోట్ల వ్యయంతో వృద్ధుల కోసం అత్యాధునిక వసతులతో నిర్మించిన 'పితృమందిరం' నివాస సముదాయాన్ని ప్రారంభించిన సందర్భంగా ఈ వివరాలు వెల్లడించారు.యూడీఎఫ్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తీసుకున్న తొలి నిర్ణయం వృద్ధుల సంక్షేమం కోసం ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయడమేనని సీఎం గుర్తుచేశారు. దేశంలోనే ఇలాంటి శాఖను నెలకొల్పిన తొలి రాష్ట్రం కేరళం అని పేర్కొన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా వయోవృద్ధులకు పలు విశేష హక్కులను కల్పిస్తూ సమగ్ర చట్టాన్ని తెచ్చామని వివరించారు. గవర్నర్ ఆమోదం లభించి ఈ చట్టం పూర్తిస్థాయిలో అమల్లోకి రాగానే, తల్లిదండ్రులను మోసం చేసే పిల్లలను కచ్చితంగా జైలుకు పంపుతామని, ఇందులో ఎలాంటి సందేహం అవసరం లేదని గట్టిగా చెప్పారు.పిల్లలను పెంచి పెద్ద చేయడానికి తల్లిదండ్రులు ఎంతటి కష్టాలు, త్యాగాలు భరిస్తారో సమాజం తెలుసుకోవాలని సతీశన్ ఉద్వేగంగా మాట్లాడారు. ఎదిగి పెద్ద స్థాయికి చేరిన తర్వాత కన్నవారిని అనాథలుగా వదిలేసే సంస్కృతి కేరళంలో ఉండకూడదని ఆవేదన వ్యక్తం చేశారు. తల్లిదండ్రులను గుండెలకు హత్తుకుని చూసుకునే సరికొత్త సంస్కృతి సమాజంలో రావాలని, రాష్ట్రంలో ఏ ఒక్క వృద్ధుడూ ఒంటరి కాకూడదన్నదే తన ఆశయమని తెలిపారు. కాగా, ఈ పితృమందిరం నిర్మాణానికి పూర్తి ఆర్థిక సాయం అందించిన లులు గ్రూప్ చైర్మన్ ఎం.ఎ.యూసుఫ్ అలీని సీఎం కొనియాడారు. ఎంత సంపద ఉన్నా ఇతరులకు సాయం చేసే గొప్ప గుణం ఆయనకు ఉందని ప్రశంసించారు.

శాంతిభద్రతలకే మొదటి ప్రాధాన్యత

మొదటిపేజీ తరువాయి - నిర్వహిస్తున్నారు. తాజాగా వీటిలో 758 సర్పంచ్ పీఠాలు, 39,832 వార్డుల్లో 14,727 వార్డు సభ్యుల స్థానాలు ఏకగ్రీవమయ్యాయి. అత్యధికంగా తిరుపతి జిల్లాలో 135 మంది సర్పంచ్‌లు, అత్యల్పంగా అల్లూరి సీతారామరాజు, తూర్పుగోదావరి జిల్లాల్లో ఒక్కొక్కరు చొప్పున సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.వార్డుల్లోనూ అత్యధికంగా తిరుపతి జిల్లాలోనే 2131, అత్యల్పంగా తూర్పుగోదావరి జిల్లాలో 45 వార్డులు ఏకగ్రీవమయ్యాయి. ఈ మేరకు ఇందుకు సంబంధించిన వివరాలను రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) వెల్లడించింది. సర్పంచ్ స్థానాల్లో 19.19 శాతం, వార్డుల్లో 36.97 శాతం ఏకగ్రీవమయ్యాయి.

నేటి నుంచి హైదరాబాద్‌లో కిషన్ రెడ్డి భారీ పాదయాత్ర

మొదటిపేజీ తరువాయి - ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళుతోంది. ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు హైదరాబాద్ నగరంలో నేటి నుంచి మూడు రోజుల పాటు 'నషా ముక్త భారత్' పాదయాత్ర నిర్వహించనున్నట్లు కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి వెల్లడించారు. 'హైదరాబాద్ వాక్స్ ఫర్ నషా ముక్త భారత్' పేరిట చేపట్టే ఈ యాత్ర నేడు అంబర్‌పేట్‌లో ప్రారంభమై, నవంబర్ 27న జూబ్లీహిల్స్‌లో ముగుస్తుంది. సుమారు 30 కిలోమీటర్ల మేర నగరంలోని ప్రముఖ కూడళ్ల మీదుగా ఈ పాదయాత్ర కొనసాగనుంది. కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న 'నషా ముక్త భారత్ అభియాన్'లో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ, ప్రస్తుతం దేశ యువతను వేధిస్తున్న సవాళ్లలో డ్రగ్స్ అతి ప్రధానమైనదని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే చాలామంది యువత మత్తుపదార్థాల బారినపడి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని తెలిపారు.డ్రగ్స్ మహమ్మారి కారణంగా పంజాబ్ రాష్ట్రం పూర్తిగా నిర్వీర్యమైపోయిందని, అటువంటి పరిస్థితి ఇతర రాష్ట్రాలకు రాకూడదనే ఉద్దేశంతో ప్రధాని మోదీ 'నషా ముక్త్ భారత్' కోసం పనిచేయాలని నిర్ణయించారని ఆయన వివరించారు. డ్రగ్స్ వల్ల కుటుంబాలు విచ్ఛిన్నమవుతున్నాయని అన్నారు. 2029 నాటికి దేశాన్ని మత్తుపదార్థాలు లేని సమాజంగా తీర్చిదిద్దడమే లక్ష్యమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ మహమ్మారిపై సాగే పోరాటంలో ప్రజలంతా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ పాదయాత్రకు సినీ ప్రముఖులు చిరంజీవి, నాగార్జున, వెంకటేశ్, ప్రభాస్‌లతో పాటు పలువురు క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలు ఇప్పటికే తమ పూర్తి మద్దతు ప్రకటించినట్లు కేంద్రమంత్రి తెలిపారు.

తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా గ్లోబల్ సమ్మిట్



మొదటిపేజీ తరువాయి - 'ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ 2026' ఏర్పాట్లను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా వేదిక నిర్మాణం, ఎక్స్‌పో జోన్, భద్రతా ఏర్పాట్లు, ట్రాఫిక్ నిర్వహణ, అతిథుల వసతి తదితర అంశాలపై అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. సమ్మిట్ ఏర్పాట్లను వేగవంతం చేసి, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ మరింత పెరిగేలా గ్లోబల్ సమ్మిట్‌ను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ పారిశ్రామిక, ఆర్థిక సామర్థ్యాన్ని చాటిచెప్పేందుకు ఈ వేదిక అత్యంత కీలకమని పేర్కొన్నారు. పనులన్నీ సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకోవాలని, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు.భారత్ ఫ్యూచర్ సిటీలోని యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ ప్రాంగణంలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఈ సదస్సు జరగనుంది. ఈ సమ్మిట్‌కు ప్రపంచవ్యాప్తంగా సుమారు 1,500 మందికి పైగా సీఈవోలు, పెట్టుబడిదారులు, దౌత్యవేత్తలు హాజరుకానున్నారు. అలాగే డిఫెన్స్, ఫార్మా, గేమింగ్, ఏఐ వంటి కీలక రంగాల నుంచి 1,000 కంటే ఎక్కువ కంపెనీలు పాల్గొనేలా మల్టీ సెక్టార్ ఎక్స్‌పోను కూడా ఏర్పాటు చేస్తున్నారు.భద్రతా పరంగా ఫేషియల్ రికగ్నిషన్ వంటి అత్యాధునిక సాంకేతికతను వినియోగిస్తూ పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ సదస్సును ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించనుంది.

చేతులకు బేడీలు వేసే తీసుకొస్తాం

మొదటిపేజీ తరువాయి - ం

భారత్ నుంచి స్వదేశానికి తిరిగి వచ్చేందుకు ప్రత్యేక విమానం కావాలంటూ బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా చేసిన డిమాండ్‌పై ఢాకా ప్రభుత్వం తీవ్రస్థాయిలో విరుచుకుపడింది. ఆమె సాధారణ ప్రయాణికురాలు కాదని, కాళ్లకు చేతులకు బేడీలు వేసి కట్టుదిట్టమైన భద్రత నడుమ ఖైదీగా మాత్రమే దేశానికి తీసుకువస్తామని బంగ్లాదేశ్ విదేశాంగ శాఖ సహాయ మంత్రి హుమాయున్ కబీర్ హెచ్చరించారు. డిసెంబర్ 16 'విజయ్ దివస్' సందర్భంగా ఢిల్లీ నుంచి బంగ్లాదేశ్ బిమాన్ ఎయిర్‌లైన్స్ విమానాన్ని పంపాలని హసీనా కోరడం ఒక పిచ్చితనం అంటూ అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ చీఫ్ ప్రాసిక్యూటర్ ఎండీ అమీనుల్ ఇస్లాం కొట్టిపారేశారు. ఉరిశిక్ష పడిన ఓ నేరస్థురాలి కోసం ప్రభుత్వం సొంత విమానాన్ని పంపడం చరిత్రలో ఎన్నడూ జరగలేదని ఎద్దేవా చేశారు.కోరిక వేరు, వాస్తవం వేరంటూ ఢాకాలో విదేశీ దౌత్యవేత్తల సమావేశం అనంతరం కబీర్ విలేకరులతో మాట్లాడారు. హసీనా ఒక పారిపోయిన తీవ్రవాది అని, నేరగాళ్ల అప్పగింత ఒప్పందం ప్రకారమే ఆమె రాక సాధ్యమని తేల్చిచెప్పారు.మరోవైపు ప్రధాని సమాచార సలహాదారు జాహెద్ ఉర్ రెహమాన్ స్పందిస్తూ.. హసీనా రాకపై చర్చలు ఆమెతో కాదని, భారత్‌తో మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు. ఆమె విమానంలో వస్తుందా? కాలినడకన వస్తుందా? అనేది కాదని, తీవ్రమైన నేరస్థురాలిని ఎలా అప్పగిస్తారనే అంశంపైనే భారత్‌తో సంప్రదింపులు జరుపుతామని వెల్లడించారు. హసీనా స్వయంగా రావాలనుకుంటున్నందున అప్పగింతకు న్యాయపరమైన అడ్డంకులు ఏవీ ఉండవని పేర్కొన్నారు.హసీనా రీఎంట్రీ ప్రకటనతో బంగ్లాదేశ్‌లో ఉద్రిక్తతలు పతాకస్థాయికి చేరాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న బాంబు దాడులు, హింసాకాండ వెనుక నిషేధిత అవామీ లీగ్ శక్తులు ఉన్నాయని ప్రభుత్వం ఆరోపించింది. ఇదే అంశంపై భారత్, అమెరికా, బ్రిటన్, చైనాతో సహా దాదాపు 60 దేశాల దౌత్యవేత్తలకు విదేశాంగ శాఖ సమగ్ర వివరాలు అందించింది. మరోవైపు ఎన్‌సీపీ నేత నహీద్ ఇస్లాం బంగ్లా ప్రధాని తారిక్ రెహమాన్‌తో భేటీ అయి, భారత్‌కు వ్యతిరేకంగా అన్ని పార్టీలు ఏకం కావాలని పిలుపునిచ్చారు. హసీనా లాంటి హంతకురాలికి



ఆశ్రయం ఇస్తున్నందుకు నిరసనగా భారత పెత్తనాన్ని ప్రతిఘటించాలని ఆయన వ్యాఖ్యానించారు.

చివరి దశకు గుంటూరు-గుంతకల్లు డబ్లింగ్ పనులు


గంటన్నర సమయం ఆదా

గుంటూరు-గుంతకల్లు మధ్య రెండో రైలు మార్గం పనులు

చివరి దశకు చేరుకున్నాయి

401 కి.మీ. మేర డబ్లింగ్, విద్యుద్దీకరణకు రూ.3,631

కోట్లు వెచ్చించేలా కేంద్ర ప్రభుత్వం అనుమతిచ్చింది



గుంటూరు-గుంతకల్లు మధ్య రెండవ రైల్వే లైను నిర్మాణం తుది దశకు చేరుకుంది.

హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్ గౌడ్ తండ్రి అంత్యక్రియలకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



రామన్నపేట, నవంబర్ 24 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం బోగారం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ సర్పంచ్ కూనూరు గోపాల్ గౌడ్ మృతి చెందడంతో ఆయన అంత్యక్రియలు మంగళవారం నిర్వహించారు. ఆయన హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్ గౌడ్ తండ్రి కావడంతో పలువురు రాజకీయ, సామాజిక రంగాల ప్రముఖులు అంత్యక్రియలకు హాజరై కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు చెరుకు సుధాకర్ గౌడ్, జర్నలిస్టు ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె రవికుమార్ గౌడ్, రెడ్లరేపాక మాజీ సర్పంచ్ మాద శంకర్ గౌడ్ తదితరులు పాల్గొని కూనూరు గోపాల్ గౌడ్ భౌతికకాయానికి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. కూనూరు గోపాల్ గౌడ్ మృతి పట్ల పలువురు గ్రామస్థులు, నాయకులు సంతాపం వ్యక్తం చేశారు.

నవంబర్ 26 దేశవ్యాప్తంగా రైతు నిరసన జయప్రదం చేయలి.

సంయుక్త కిసాన్ మోర్చా సమన్వయ కమిటీ పిలుపు.



ఖమ్మం నవంబర్ 24 తొలి వార్త. నరేంద్ర మోదీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం ఢిల్లీ రైతు ఉద్యమ సందర్భంగా దేశ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా పిలుపుమేరకు నవంబర్ 26 న దేశవ్యాప్తంగా జిల్లా కేంద్రాలలో రైతు ప్రదర్శనలు జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా ఖమ్మం జిల్లా సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. మంగళవారం ఖమ్మం సుందరయ్య భవన్లో మద్దినేని రమేష్ అధ్యక్షుడు జరిగిన సంయుక్త కిసాన్ మోర్చా సమన్వయ కమిటీ సమావేశంలో బొంతు రాంబాబు దొండపాటి రమేష్ కొల్లేటి నాగేశ్వరరావు షేక్ ఖాసిం మాట్లాడుతూ రైతులకు వ్యవసాయం గిట్టుబాటు కావటం లేదని ఆందోళన చెందుతున్నారని గిట్టుబాటు ధరలకు బాధ్యత కల్పించాలని కోరుతూ రైతులు పోరాటం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం అమెరికాతో స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను చేసుకోవడం రైతులకు మరింత నష్టం జరుగుతుందని అన్నారు. కార్పొరేట్ కంపెనీల లాభాలు తెచ్చిపెట్టే వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. రైతులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఢిల్లీ రైతు ఉద్యమం ప్రారంభమైన నవంబర్ 26న దేశవ్యాప్తంగా రైతు నిరసనలో భాగంగా ఖమ్మం జిల్లా కేంద్రంలో పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం వరకు జరిగే మోటార్ సైకిల్ ర్యాలీలు విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో రైతు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు మెరుగు సత్యనారాయణ మలీదు నాగేశ్వరరావు వాసిరెడ్డి ప్రసాద్ రెడ్డి ప్రతాపనేని వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నర్సింగ్ విద్యార్థినికి చేయూత.

టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి.



కొణిజర్ల నవంబర్ 24 తొలి వార్త. ప్రతిభావంతులైన నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యకు చేతనందిస్తున్న పరిష సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ సేవలు ప్రశంసనీయమని టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి అన్నారు. పెనుబల్లి మండలం పాత కాకరవాయిగూడెం గ్రామానికి చెందిన తేళ్లూరు వెంకటేశ్వరరావు ఝాన్సీ దంపతుల కుమార్తె అయిన అక్షిత అడవి మల్లెల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఇంటర్ పూర్తి చేసింది. నర్సింగ్ చేయాలని ఆశయానికి ఆర్థిక సమస్యలు ఎదుర్కొగా టిబిఓ జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రీనివాసరావు చొరవతో పరిష సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ ను సంప్రదించగా ఫీజు చెల్లించటానికి తక్షణమే ఆమోదం తెలిపిన ట్రస్టును అభినందిస్తున్నామని టీజీవో జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి తెలిపారు. మంగళవారం నాడు మండల పరిధిలోని గ్రేస్ నర్సింగ్ కళాశాలలో మొదటి సంవత్సరం ఫీజు 24,500 రూపాయల ఫీజు చెల్లించే చెక్కును జ్ఞాపకను కళాశాలలో ట్రస్ట్ చైర్మన్ పరిషత్ పుల్లయ్య తేలూరి అక్షిత కు అందించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ శివ సుబ్రహ్మణ్యం ఇన్చార్జి ప్రిన్సిపల్ రూప, టీజీవో జిల్లా ఉపాధ్యక్షులు టి శ్రీనివాసరావు ఎంఈఎఫ్ జిల్లా నాయకులు తేల్లూరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వార్డు కమిటీల ఏర్పాటులో సమన్వయ లోపం

మున్సిపల్ అధ్యక్షుడిపై కాంగ్రెస్ నాయకుడు వర్గాల రాము గౌడ్ ఆరోపణలు

చౌటుప్పల్,నవంబర్ 24(తొలివార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఏర్పాటు చేసే వార్డు కమిటీలలో సమన్వయ లోపం ఉందని,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు కాసర్ల శ్రీనివాస్ రెడ్డికి అనుకూలంగా ఉన్న వారిని వార్డు అధ్యక్షునిగా ఎన్నుకుంటున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు వర్గాల రాము గౌడ్ సోమవారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.కాసర్ల శ్రీనివాస్ రెడ్డి తనకు ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తున్నారని,శ్రీనివాస్ రెడ్డి మున్సిపల్ అధ్యక్షుడు అయినప్పటి నుండి కాంగ్రెస్ పార్టీలో వర్గాలు ఏర్పడుతున్నాయని,ఇది ఇలాగే కొనసాగితే మున్సిపాలిటీలో పార్టీ మరింత బలహీన పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం 19వ వార్డులో జరిగిన వార్డు కమిటీ ఎన్నికలో తనకు ఎక్కువ మంది మద్దతు తెలిపినప్పటికీ తనను కాదని మరో వ్యక్తిని ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ విధంగా కపట వైఖరిగా వ్యవహరిస్తున్న మున్సిపల్ అధ్యక్షుడిని వెంటనే అధ్యక్ష పదవి నుండి తొలగించాలని పార్టీ పెద్దలకు పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

జగద్గిరిగుట్ట శ్రీ కార్తవీర్యార్జున స్వామి దేవాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ప్రత్యేక పూజలు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 24,తొలి వార్త ప్రతి నిధి. ఈరోజు 126 – జగద్గిరిగుట్ట డివిజన్ జగద్గిరిగుట్ట గుట్టపై గల శ్రీ కార్త వీర్యార్జున దేవాలయంలో ఎస్.ఎస్.కె.సమాజ్, జగద్గిరిగుట్ట శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలతో సుభిక్షంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రుద్ర అశోక్, శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు జైహింద్, కమిటీ సభ్యులు హనుమంత్ రావ్, ఓం ప్రకాష్ (సన్నీ), దశరథ్, శివ, నాగేందర్, మాణిక్, రఘు తదితరులు పాల్గొన్నారు.

వందల ఎకరాలలో దెబ్బతిన్న వరి పంటలను పరిశీలించిన సిపిఎం బృందం.

పంట నష్టం పై అధికారులు తక్షణమే సర్వే చేసి రైతులకు పరిహారం అందించాలి.

ఎకరానికి రూ 30 వేల నష్టపరిహారం ఇవ్వాలి.

సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం.






వైరా నవంబర్ 24 తొలి వార్త. వైరా మండలంలోని లింగన్నపాలెం విప్పలమడక తదితర గ్రామాలలో ప్రభుత్వ ముందు చూపు లేకపోవడం చివరి దశలో రిజర్వాయర్ నీటిని విడుదల చేయకపోవటంతో వందల ఎకరాలను సాగుచేసిన వరి పంట తీవ్రంగా దెబ్బతిన్నని రైతులు నష్టాలు పాలవుతున్నారని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి నష్టపోయిన వారి రైతులకు తగిన నష్టపరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఎం వైరా మండల కమిటీ ఆధ్వర్యంలో లింగన్నపాలెం ఉప్పలమడుగు గ్రామాలలో దెబ్బతిన్న వరి పంటలను సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూకే వీరభద్రం జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్ వైరా మండల కార్యదర్శి తూము సుధాకర్ స్థానిక నాయకులు రైతులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులు సమావేశంలో సిపిఎం బృందానికి తెలియజేస్తూ సాగునీరు సకాలంలో అందించి ఉంటే ఈ పరిస్థితి వచ్చేది కాదని పేర్కొన్నారు. వైరా రిజర్వాయర్ నుంచి చివరి ఆయకట్టు బొమ్మలకు సకాలంలో సక్రమంగా సాగునీరు అందించడంలో ప్రభుత్వం సంబంధిత అధికారులు నిర్లక్ష్యం చేయడంతో పంటలు దెబ్బతిన్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ పంటలు దెబ్బతిన్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు వచ్చి పరిశీలించలేదని రైతులు సిపిఎం బృందం ముందు తమ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తమను ఆదుకునేలా పోరాడాలని రైతులు సిపిఎం నాయకులను కోరారు. లింగన్నపాలెం విప్పలమడక గ్రామాలలో సుమారు 500 ఎకరాలతో పాటు వైరా ప్రాజెక్టు కింద దెబ్బతిన్న వరి పంటలపై వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహించి నష్టాన్ని అంచనా వేయాలి. నష్టపోయిన రైతులకు ఎకరానికి 30000 రూపాయలు చొప్పున నష్టపరిహారం అందించాలి. వైరా మండలాన్ని కరువు ప్రభావిత మండలాల జాబితాలో చేర్చి రైతులకు ప్రభుత్వ సహాయం అందించాలి. ఈ ప్రాంతంలో ఎల్ఈఓ వలన దెబ్బతిన్న మిర్చి పంటను కూడా పరిశీలించి మిర్చి రైతులకు తగిన పరిహారం అందించి ఆదుకోవాలి ప్రభుత్వం వ్యవసాయ శాఖ అధికారులు తక్షణమే స్పందించి పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం వైరా మండల కన్వీనర్ తూము సుధాకర్ మండల కమిటీ సభ్యులు రమణ కొంగర సుధాకర్ బాణాల కృష్ణమాచారి షేక్ జాన్మియా తోటకూర శివయ్య తోటకూర బాబురావు ప్రసాదరావు పెద్ద పుల్లయ్య నాగేశ్వరరావు తోటకూర భవాని తోటకూర గోపాలరావు తోటకూర రామకృష్ణ గరిడేపల్లి సుబ్బారావు విజయరాజు పారుపల్లి నాగేశ్వరరావు వెంకటాచారి శివ తదితరులు పాల్గొన్నారు.

గోవింద నామస్మరణల తో మార్మోగిన జగద్గిరిగుట్ట...

వేలాది మంది భక్తులతో వైభవంగా గిరి ప్రదక్షిణ.

ప్రదక్షిణలో పాల్గొన్న అయ్యప్ప స్వాములు, శివ స్వాములు, సత్యసాయి భక్తులు .





కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 24,తొలి వార్త ప్రతి నిధి. పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, ఉప దేవాలయాల ఆవరణలో గిరి ప్రదక్షిణలు మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్ గురు స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. శివ స్వాములు, అయ్యప్ప స్వాముల తో పాటు భక్తులు వేల సంఖ్యలో పాల్గొనడంతో జగద్గిరిగుట్ట ప్రాంతం గోవింద నామస్మరణతో మారు మోగింది. ఉదయం 6 గంటలకు ప్రారంభమైన గిరి ప్రదక్షిణ 9 గంటల వరకు దాదాపు 3 గంటల పాటు భక్తులు ఉత్సాహంగా నిర్వహించారు. అంగరంగ వైభవంగా జరిగిన గిరిప్రదక్షిణ వేడుకలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా స్థానిక నాయకులు, భక్తులు, వ్యాపార సంస్థల యజమానులు పాల్గొని ఐక్యతను చాటుకున్నారు. ప్రదక్షిణల అనంతరం కొలుకుల జగన్ తో పాటు భక్తులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంగరంగ వైభవంగా జరిగిన గిరిప్రదక్షిణ వేడుకలో కుల, మత, రాజకీయాలకు అతీతంగా స్థానిక నాయకులు, భక్తులు, వ్యాపార సంస్థల యజమానులు పాల్గొని ఐక్యతను చాటుకున్నారు. ప్రదక్షిణల అనంతరం కొలుకుల జగన్ తో పాటు భక్తులు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కొలుకుల జగన్ మాట్లాడుతూ ఈ సంవత్సరము నుండి ప్రతి సంవత్సరము కార్తీక పౌర్ణమి రోజున గిరి ప్రదక్షిణ లను నిర్విరామంగా కొనసాగిస్తామని అన్నారు. కొందరు స్వార్థ రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం ఇంత గొప్ప బృహత్తర కార్యక్రమాన్ని ఆపడానికి ప్రయత్నాలు చేస్తున్నారని ఆయన ఆరోపించారు. దైవాన్ని రాజకీయాలతో ముడి పెట్టవద్దని జగన్ సూచించారు. ఆలయ అభివృద్ధికి తాను ఎల్లవేళల కట్టుబడి ఉంటానని హామీ ఇచ్చారు. గిరి ప్రదక్షిణలో పాల్గొన్న భక్తులకు, అయ్యప్ప, శివ స్వాములకు, వ్యాపార సంస్థ యజమానులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, గుడిమెట్ల సురేష్ రెడ్డి,జగద్గిరిగుట్ట శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థాన మాజీ చైర్మన్లు వేణు యాదవ్, సుధాకర్ రావు, యువ నాయకులు కొలుకుల జైహింద్, పార్శీ ప్రకాష్ గుప్తా, పల్లె దత్తాత్రేయ, సయ్యద్ రషీద్, పున్నారెడ్డి, జనార్ధన్, సురేష్ రెడ్డి, రమేష్ గుప్తా,తేరాల శ్రీనివాస్ గుప్తా, రేగూరి ప్రవీణ్ గుప్తా, పల్ల వెంకటరెడ్డి, పాపయ్య గౌడ్, మల్లేష్ గౌడ్, పాపిరెడ్డి, కైలాసం గుప్తా, గణేష్, భిక్షపతి, తారా సింగ్, ప్రభాకర్, ఇంద్ర గౌడ్, తోక యాదగిరి, సుధాకర్ రావు, మనోజ్,నాని,విట్టల్, నరసింహారెడ్డి, మల్లికార్జున్, శివ రుద్రా, మంజుల, శోభ, శాంతి,బాలు, రాజేష్,వినోద్,రఘు, విగ్నేష్, సంపత్ రెడ్డి, సునీల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఒకే ప్రాంగణంలో ముగ్గురు మహాదేవతలు.. భక్తులకు విశిష్ట దైవదర్శనం!

ఎన్ఐఎన్ కాలనీ ఆలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి.





మేడిపల్లి, నవంబర్ 24; (తొలి వార్త) బోడుప్పల్ ఎన్ఐఎన్ కాలనీ ఆలయంలో వైభవంగా కార్తీక పౌర్ణమి అభిషేకం, దీపారాధన శ్రీ వేంకటేశ్వర ్వామి, పరమశివుడు, ఆంజనేయ స్వామి.. ఈ ముగ్గురు మహాదేవతలు ఒకే ఆలయ ప్రాంగణంలో కొలువుదీరి భక్తులకు దర్శనమిస్తున్న విశిష్ట పుణ్యక్షేత్రంగా బోడుప్పల్‌లోని ఎన్ఐఎన్ కాలనీ శ్రీ వేంకటేశ్వర శివాంజనేయ స్వామి దేవాలయం గుర్తింపు పొందుతోంది. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మంగళవారం ఆలయంలో ప్రత్యేక అభిషేకం, పూజా కార్యక్రమాలను వైభవంగా నిర్వహించారు. మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని దీపాలు వెలిగించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

ఆలయ విశిష్టత & చరిత్ర:

25 ఏళ్ల క్రితం ఆంజనేయ స్వామి ఆరాధనతో మొదలైన ఈ ఆలయ ప్రస్థానంలో 2018లో శివలింగం, ఆంజనేయ స్వామి ప్రతిష్ఠాపన జరిగింది. అనంతరం 2026 ఏప్రిల్ 30న త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామివారి చేతుల మీదుగా శ్రీ వేంకటేశ్వర స్వామి ప్రతిష్ఠా మహోత్సవం జరగడంతో ముగ్గురు మహాదేవతల నిలయంగా ఈ ఆలయం విరాజిల్లుతోంది.

ఆధ్యాత్మికత, సేవే లక్ష్యం:

ఆలయ కమిటీ చైర్మన్ దీటి గణేష్ మాట్లాడుతూ.. ఆలయాన్ని సనాతన ధర్మం, భారతీయ సంస్కృతిని భావితరాలకు అందించే కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. బోడుప్పల్, ఉప్పల్, మేడిపల్లి, పీర్జాదిగూడ, ఘట్‌కేసర్ పరిసర ప్రాంతాల భక్తులు ఆలయాన్ని సందర్శించి ముగ్గురు మహాదేవతల దివ్యదర్శనం చేసుకోవాలని ఆయన ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో ఆలయ గౌరవ చైర్మన్ ఏనుగు ప్రతాపరెడ్డి, కాలనీ అధ్యక్షులు మేకల శ్రీనివాస్ గౌడ్, ఆలయ వైస్ చైర్మన్ కొండా ఐలయ్య యాదవ్, కాలనీ ప్రధాన కార్యదర్శి నంగునూరి నాగరాజు, సలహాదారులు జి. సత్యనారాయణ యాదవ్, కార్యదర్శి పి. ఉమేష్ రెడ్డి, మైస సోమయ్య, అక్కెం మల్లేష్ యాదవ్, శ్యామ్ కుమార్ యాదవ్, బొడ్డు మల్లేష్ యాదవ్, మత్తి వెంకటేశ్వర్లు తదితరులతో పాటు కాలనీవాసులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూములను కాపాడాలి.

సిపిఐ, జనసేన నాయకుల పిలుపు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,నవంబర్ 24,తొలి వార్త ప్రతి నిధి. కార్తీక పౌర్ణమి పేరిట జగద్గిరిగుట్టలో జరుగుతున్న కార్యక్రమాల్లో పాల్గొన్న ప్రజలకు మరియు జగద్గిరిగుట్ట ప్రజలందరికీ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేస్తూ మెట్ల మార్గం ద్వారా దేవాలయానికి చేరి పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ మరియు జనసేన నాయకులు సతీష్ లు మాట్లాడుతూ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి భూములను కాపాడటం కోసం మేము చేస్తున్న పోరాటానికి ఎల్లవేళలా ఆశీస్సులు ఉండాలని, మేము రాజకీయాలకతీతంగా వెంకటేశ్వర స్వామి భూములను కాపాడడం కోసమే పోరాటం చేస్తున్నామని కానీ కొంతమంది ఆలయ భూములను కాపాడటంలో ఎలాంటి కృషి చేయకుండా కార్తీక పౌర్ణమి పేరుతో రాజకీయాలు చేస్తూ ఆలయ భూములను కాపాడటంలో విఫలమయ్యారని అది ప్రజలందరికీ తెలిసిందేనని కావున ప్రజలు రాజకీయాలకతీతంగా దేవాలయ భూములను మరియు ప్రభుత్వ భూములు కాపాడుకోవడం కోసం మాతో కలిసి రావాలని అన్నారు. రానున్న రోజుల్లో జగద్గిరిగుట్ట లో ఆలయ మరియు ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసం ప్రజలందరికీ తెలిసేలా పాదయాత్రలను నిర్వహించి ఆలయ భూముల ను తమ కబ్జాలో పెట్టుకొని రాజకీయం చేస్తున్న వారి ఆగడాలను అడ్డుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఉమామహేష్, జనసేన అధికార ప్రతినిధి నందగిరి సతీష్,భాజపా నాయకులు మాదవులు, కార్మిక నాయకులు దుర్గాప్రసాద్, బాలాజీ, ముఖేష్, లానా, వెంకట్, ప్రశాంత్, నరేష్, బబ్లు, అనిల్, ప్రవీణ్ సాహు, మణి, హరీష్, రాజు, కిరణ్, రాకేష్, నరేందర్, శ్రీకాంత్, రాము, సత్యం, శశిధర్, రామ్, వేణు, కృష్ణ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కార్తీక పౌర్ణమి సందర్భంగా నల్లగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు.

రూ.5 లక్షలతో నిర్మించిన ప్రహరీ గోడ ప్రారంభం చేసిన మాజీ శాసనసభ్యులు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, నవంబర్ 24,తొలి వార్త ప్రతి నిధి. గాజులరామారం పరిధిలోని నల్లగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని మాజీ శాసనసభ్యులు, కాంగ్రెస్ నాయకులు కూన శ్రీశైలం గౌడ్ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో రూ.5 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన ప్రహరీ గోడను ఆయన ప్రారంభించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికి సత్కరించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. కార్తీక పౌర్ణమి ఎంతో పవిత్రమైన రోజని, స్వామివారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆలయాల అభివృద్ధికి, భక్తులకు మెరుగైన సౌకర్యాల కల్పనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఆలయ అభివృద్ధికి కృషి చేస్తున్న కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కే కే ఎం ట్రస్ట్ అధినేత & మేధ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ , కూన రవీందర్ గౌడ్ మరియు స్థానిక ఆలయ కమిటీ సభ్యులు ఇంద్ర సేన గుప్తా, శ్రీరాములు, ఇంద్రసేన రెడ్డి,యాదగిరి, నరసింహ రెడ్డి, సురేష్,అదేవిధంగా స్థానిక కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, కూన రాఘవేంద్ర గౌడ్, బాలప్ప,యం సాగర్, బిల్ల వెంకటేష్,గుమస్తా మధుసూదన్, సుజిత్ రెడ్డి తదితరుల తో పాటు భక్తులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో కార్తీక పౌర్ణమి వేడుకలు



నూతనకల్..నవంబర్ 24 తొలి వార్త పవిత్ర కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీశ్రీశ్రీ పార్వతీ సమేత శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. వేకువజామునే ఆలయానికి చేరుకొని మహిళలు ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి వేద మంత్రాల నడుమ పంచామృతాలతో అభిషేకం చేశారు. స్వామివారిని పూలతో అలంకరించారు. భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. భక్తుల శివ నామస్మరణతో ఆలయం మారుమోగింది. ఆలయాన్ని పూలు విద్యుత్ దీపాలతో ముస్తాబు చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

ట్రినిటీ హైస్కూల్లో కార్తిక దీపోత్సవం ఘనంగా నిర్వహణ

చౌటుప్పల్,నవంబర్ 24(తొలివార్త): చౌటుప్పల్ మున్సిపాలిటీలోని ట్రినిటీ హైస్కూల్లో కార్తీక పౌర్ణమి సందర్భంగా కోటి దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కోటి వత్తులను వెలిగించి,ఉపాధ్యాయినులందరూ కలిసి కార్తిక సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని కోరుతూ పాఠశాలలోని ఉపాధ్యాయినులు ప్రతి ఒక్కరూ దీపాలను వెలిగించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చౌటుప్పల్ గాంధీ గ్లోబల్ చైర్మన్ వెన్ రెడ్డి సంధ్యా రాజు పాల్గొని,కోటి దీపోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజల జీవితాల్లో వెలుగులు నిండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పాఠశాలల ప్రిన్సిపల్ కం డైరెక్టర్ డా.ఉజ్జిని మంజుల,చైర్మన్ కెవిబి కృష్ణారావు,మహిళా ఉపాధ్యాయినులు,తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకను పుణ్యకార్యంగా మార్చుకున్న దాతలు

అయ్యప్ప స్వాములకు ఘనంగా అన్న సంతర్పణ

చౌటుప్పల్,నవంబర్ 24 (తొలివార్త): పుట్టినరోజు అంటే కేక్ కట్ చేసి సంబరాలు చేసుకోవడం కాదు,ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టడమే నిజమైన వేడుక అని నిరూపించారు చౌటుప్పల్ కు చెందిన ఇద్దరు దాత కుటుంబాలు.వలిగొండ రోడ్డులోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో కొనసాగుతున్న అయ్యప్ప స్వామి నిత్య అన్న సంతర్పణలో భాగంగా 9వ రోజు కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది.తమ పుట్టినరోజును పురస్కరించుకుని ఆరుట్ల సంతోష్-లింగస్వామి దంపతులు,తావుల అరుణ్ కుమార్-భానుప్రియ దంపతులు సంయుక్తంగా అయ్యప్ప మాలధారులకు అన్నదానం నిర్వహించారు. స్వాములకు స్వయంగా వడ్డించి,భక్తిశ్రద్ధలతో సేవ చేశారు.ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ..”అయ్యప్ప దీక్ష తీసుకోవడమే ఒక వరం.అలాంటి స్వాములకు అన్నం పెట్టే భాగ్యం కలగడం మా పూర్వజన్మ పుణ్యం.మా పుట్టినరోజున మాకు ఇంతకంటే గొప్ప సంతోషం మరొకటి లేదు” అని భావోద్వేగంతో తెలిపారు.వారి మాటలకు స్పందించిన గురుస్వాములు, మాలధారులు దాతల కుటుంబాలకు అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని మనస్ఫూర్తిగా



దీవించారు.ఈ కార్యక్రమంలో అన్న సంతర్పణ నిర్వాహకులు తోర్పునూరి నర్సింహ గౌడ్,గురుస్వాములు చెరుకు అశోక్ గౌడ్,చెవగొని మహేష్ గౌడ్,కళ్ళెం నాగరాజు గౌడ్,అల్లి కృష్ణ,వరగంటి వెంకటేష్ గౌడ్,మారగోని గణేష్ గౌడ్,సొప్పోజు మల్లేష్ చారి, ఐతగోని శ్రీను,వంగూరి శ్రీను,చెరుకు రాము గౌడ్,ఉష్కగుల శ్రీశైలం గౌడ్,సందగల్ల సతీష్ గౌడ్,మలిగే రవి,పోల్డాస్ రాజు,చెవగొని గణేష్,మార్గం శేఖర్,తోర్పునూరి రవి గౌడ్,ములుగూరి కళ్యాణ్,మాదగోని ప్రవీణ్ స్వామి,చెరుకు చైతన్య,తిగుళ్ళ ప్రవీణ్,బొంగు ప్రవీణ్,శ్రవణ్ స్వామి,ఉష్కగుల వెంకటేష్,బోసు శ్రావణ్,తోర్పునూరి సాయి,శివ పరుశురాం



తదితరులు పాల్గొన్నారు.

కరువు సహాయం తుఫాన్ పరిహారం అందించాలి.

తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ.

ఏన్కూర్ నవంబర్ 24 తొలి వార్త. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎల్ ని ఓ కరువు సహాయం తుఫాన్ పరిహారం అందించాలి అని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు వైరా డివిజన్ కార్యదర్శి దుగ్గి కృష్ణ డిమాండ్ చేశారు. మంగళవారం ఏన్కూరు ప్రజాసంఘాల కార్యాలయంలో రైతు సంఘం మండల అధ్యక్షులు నండూరి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాంబాబు కృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సగం పైగా రెవిన్యూ మండలాలలో తీవ్ర కరువు ఉందని ప్రభుత్వ ప్రకటించిన తర్వాత కూడా కరువు సహాయం



అందించకుండా కాలయాపన చేయటం సరికాదని అన్నారు. రైతులను కరువుతోపాటు అరకొరకుగా పండిన పంటలను వరుస తుఫానులు తీవ్రంగా నష్టం చేశాయని తుఫాన్ పరిహారం అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ముందుకు రావడం లేదని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు సర్వం తీసుకొని ఖమ్మం జిల్లా యంత్రాంగాన్ని అన్ని రకాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూభారతి అమలు సక్రమంగా అమలు కావుకపోవటంతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని భూభారతి లోపాలను సరిదిద్దాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నవంబర్ 26న సంయుక్త కిసాన్ మోర్చా జాతీయ కమిటీ జిల్లా కేంద్రంలో రైతు ప్రదర్శనలు జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుండ్ల వెంకటేశ్వర్లు డివిజన్ సహాయ కార్యదర్శి దొంతిబోయిన నాగేశ్వరరావు ఇంజన్ వేణు మాజీ సర్పంచ్ బండ్ల చిన్న జోగయ్య వాగబోయిన పిచ్చయ్య వేల్పుల రాములు ఇటికల లెనిన్ రేపాకుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం గ్రామానికి వైద్య సేవలు తీసుకువచ్చిన సర్పంచ్ శ్రీను.

తీగల బంజర లో వినూత్న కార్యక్రమం.

గ్రేస్ జనరల్ హాస్పిటల్ సహకారంతో 150 మందికి ఉచిత వైద్య పరీక్షలు.

కొనిజర్ల నవంబర్ 24 తొలి వార్త. ప్రజా ప్రతినిధి అంటే కేవలం పదవికే పరిమితం కాకుండా ప్రజల కష్టాలను గుర్తించి వారి అవసరాలకు అనుగుణంగా సేవలందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు, ఖమ్మం జిల్లా కొనిజర్ల మండలం తీగల బంజారా గ్రామ సర్పంచ్ నునావత్ శ్రీను. గ్రామ ప్రజల ఆరోగ్యం పరిరక్షణకు ప్రత్యేక ప్రాధాన్యతమిస్తూ ఆయన తీసుకున్న చర్యా ఇప్పుడు గ్రామస్తుల ప్రశంసలు అందుకుంటుంది. పేద మధ్యతరగతి కుటుంబాలు చిన్నపాటి అనారోగ్య సమస్యల కు పట్టణాలకు వెళ్లి వైద్యం చేయించుకోవలసిన పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ శ్రీను గ్రామంలోనే ఉచిత వైద్య సేవలు అందించాలని సంకల్పంతో గ్రేస్ జనరల్ హాస్పిటల్ తనికెళ్ల యాజమాన్యాన్ని సంప్రదించి, వారి సహకారంతో సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ నరసింహారావు గ్రామస్తులకు వైద్య పరీక్షల నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ కొమ్ము ప్రశాంత్ కంటి సమస్యతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా కంటి



పరీక్షలు నిర్వహించి వైద్య సలహాలు అందించారు. ఈ శిబిరం ద్వారా మొత్తం 150 మంది వైద్య సేవలు పొందారు. గ్రామ ప్రజల ఆరోగ్యమే నిజమైన అభివృద్ధికి పునాది అనే ఆలోచనతో సర్పంచ్ శ్రీను చేపట్టిన ఈ కార్యక్రమం గ్రామస్తుల్లో ఆనందాన్ని నింపింది. ప్రజల అవసరాలను గుర్తించి వైద్య సేవలను గ్రామానికి తీసుకురావడంపై పలువురు ఆయనను అభినందించారు. ఈ



సందర్భంగా సర్పంచ్ రుణావత్ శ్రీను మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క పెద్ద కుటుంబం వైద్యానికి దూరం కాకూడదనే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానని భవిష్యత్తులోను మరిన్ని ప్రజా కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమానికి సహకరించిన గ్రేస్ జనరల్ హాస్పిటల్ యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లెనిన్ బాబు ఆసుపత్రి మేనేజర్ నరసింహారావు ప్రశాంత్ రెడ్డి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వనస్థలిపురం జింకల పార్కులో వైభవంగా కార్తీక మాస వనభోజనాలు

శివనామస్మరణతో ఆధ్యాత్మిక సందడి

పెద్ద సంఖ్యలో పాల్గొన్న కవులు, రచయితలు

హైదరాబాద్ 24 నవంబర్ (తొలివార్త) కార్తీక మాసాన్ని పురస్కరించుకుని వనస్థలిపురంలోని జింకల పార్కులో నక్క వెంకటమ్మ యాదవ్, నక్క శ్రీనివాస్ యాదవ్ స్పోర్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ప్రకృతి ఒడిలో, పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకరమైన వాతావరణంలో జరిగిన ఈ కార్యక్రమం ఆధ్యాత్మికతతో పాటు ఆనందోత్సాహాలను నింపింది. ఈ సందర్భంగా కవులు, రచయితలు, సాహితీవేత్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్తీక మాస ప్రాశస్త్యాన్ని వివరిస్తూ శివనామస్మరణ, భక్తి గీతాలతో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పారు. కుటుంబ సమేతంగా వనభోజనాల్లో పాల్గొంటూ ఆడుతూ పాడుతూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి మాట్లాడుతూ కార్తీక మాస వనభోజనాలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. నిత్య జీవితంలో బిజీగా ఉండే ప్రజలు ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రకృతి ఒడిలో కుటుంబ సభ్యులు, మిత్రులతో



కలిసి కొంత సమయం గడపడం ఎంతో ఆనందదాయకమన్నారు. పచ్చని చెట్ల మధ్య స్వచ్ఛమైన గాలిని ఆస్వాదిస్తూ, కాలుష్యానికి దూరంగా ప్రకృతితో మమేకం కావడం ప్రతి ఒక్కరికీ ఆరోగ్యాన్ని, మానసిక ప్రశాంతతను అందిస్తుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో స్నేహభావం, ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. ఈ సందర్భంగా పాల్గొన్న కవి, విమర్శకులు మాట్లాడుతూ కార్తీక మాసం శివకేశవులకు అత్యంత ప్రీతిపాత్రమైన పవిత్ర మాసమని, హరిహరులు ఒక్కటేననే ఆధ్యాత్మిక భావనను ఈ మాసం చాటిచెబుతుందని వివరించారు. కార్తీక మాసంలో తులసి, ఉసిరి చెట్లకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఇవి ఆరోగ్య పరిరక్షణకు, పర్యావరణ సమతుల్యతకు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లను పెంచడంతో పాటు నీటిని సంరక్షించి పర్యావరణ పరిరక్షణకు కృషి



చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నిర్వహించిన వనభోజన కార్యక్రమంలో అందరూ కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. భోజనాల అనంతరం కవులు, రచయితలు ఆటపాటలు, సరదా ప్రశ్నలు, కేరింతలతో పార్కు ప్రాంగణాన్ని సందడిగా మార్చారు. సాహిత్య మిత్రుల మధ్య ఆత్మీయ పలకరింపులు, నవ్వులు, ఆనందాల నడుమ కార్యక్రమం ఉత్సాహభరితంగా సాగింది. ఈ కార్యక్రమంలో నక్క శ్రీనివాస్ యాదవ్, రాధాకుసుమ , పాలడుగు సరోజినీ దేవి, గంట మనోహర్ రెడ్డి, పి. శంకరయ్య, యాదగిరి, డాక్టర్ గజవల్లి సత్యనారాయణ, ఉలఖండ ఉపేంద్ర స్వామి ,తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణ బాధ్యతలను పి. బడే సాబ్ సమర్థవంతంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో కవులు, రచయితలు, సాహితీ అభిమానులు పాల్గొని కార్తీక మాస వనభోజన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఆనందోత్సాహాల మధ్య చిన్నారి శ్రేయన్వి మొదటి జన్మదిన వేడుక

ఆశీర్వదించిన చలమల్ల కృష్ణారెడ్డి



సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 24(తొలివార్త): సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గురువారం చిన్నారి శ్రేయన్వి మొదటి జన్మదిన వేడుక ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది.బంధుమిత్రులు,గ్రామ ప్రజల సమక్షంలో జరిగిన ఈ వేడుక కనుల పండుగగా సాగింది.మండల కేంద్రానికి చెందిన ప్రముఖ సిపిఐ పార్టీ నాయకులు చిలువేరు అంజయ్య మనవరాలు,చిలువేరు మల్లికార్జున్-రాజేశ్వరి దంపతుల ముద్దుల కూమార్తె శ్రేయన్వి ఏడాది పుట్టినరోజు సందర్భంగా కుటుంబ సభ్యులు ఈ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకకు ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి హాజరయ్యారు.చిలువేరు అంజయ్య ఆహ్వానం మేరకు వేడుకకు చేరుకున్న ఆయనకు కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికారు.అనంతరం చిన్నారి శ్రేయన్విని ఎత్తుకుని ముద్దాడి,ఆశీర్వదించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చిన్నారి శ్రేయన్వి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో పెరిగి,తల్లిదండ్రులకు,తాతయ్యకు మంచి పేరు తీసుకురావాలని,చదువులో రాణించి ఉన్నత స్థాయికి చేరుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.చిన్నారి పుట్టినరోజు వేడుకలో కేక్ కటింగ్ కార్యక్రమం అత్యంత సందడిగా సాగింది.చిన్నారిని అందరూ ముద్దాడుతూ శుభాకాంక్షలు తెలిపారు.తాతయ్య అంజయ్యతో పాటు తల్లిదండ్రులు మల్లికార్జున్-రాజేశ్వరి దంపతులు ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు,బంధుమిత్రులు,గ్రామ పెద్దలు,సిపిఐ,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

చౌటుప్పల్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

బొలెరో ఢీకొని 8 ఏళ్ల బాలుడు మృతి



చౌటుప్పల్,నవంబర్ 24(తొలివార్త): చౌటుప్పల్ పట్టణంలోని వలిగొండ ఎక్స్ రోడ్ వద్ద బుధవారం రాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో 8 సంవత్సరాల బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు. సూర్యాపేట జిల్లా,మేళ్లచెరువు మండలం, రామాంజనేయ తండాకు చెందిన భూక్య శ్రీను కుమారుడు భూక్య శ్రీ చరణ్(8)చదువు నిమిత్తం చౌటుప్పల్‌లో నివాసం ఉంటున్న తన పెద్దనాన్న భూక్య వాసు వద్ద ఉంటూ 3వ తరగతి చదువుకుంటున్నాడు. బుధవారం రాత్రి సుమారు 8:00 గంటలకు బాలుడు శ్రీ చరణ్ తన పెద్దమ్మ భూక్య దీపికతో కలిసి వలిగొండ రోడ్డులో ఉన్న గుడికి వెళ్లి దర్శనం చేసుకుని తిరిగి వస్తున్నాడు. రాత్రి 9:05 గంటల సమయంలో వలిగొండ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు దాటుతుండగా, విజయవాడ నుండి హైదరాబాద్ వైపు వెళ్తున్న బొలెరో మ్యాక్స్ వాహనం వీఎ19 జఎ1937అతివేగంగా,అజాగ్రత్తగా వచ్చి బాలుడిని ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో బాలుడికి తల మరియు మెడ భాగాల్లో తీవ్ర రక్తగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు.ఈ ఘటనపై బాలుడి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బొలెరో వాహన డ్రైవర్ విజయ్ చవాన్,మహారాష్ట్ర పై కేసు నమోదు చేసి,తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు ఎస్ఐ అజయ్ భార్గవ్ తెలిపారు.

చిల్లాపురం శ్రీ రామలింగేశ్వర స్వామి

గుట్ట దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు

ఆలయ అభివృద్ధికి రూ.50 వేల విరాళం అందజేసిన చలమల్ల కృష్ణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 24(తొలివార్త): సంస్థాన్ నారాయణపురం మండలం చిల్లాపురం గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట దేవస్థానంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలు ఘనంగా జరిగాయి. దేవస్థాన కమిటీ వారి ఆహ్వానం మేరకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి ఈ పుణ్యపర్వదినాన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా పురాతనమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి సహాయంగా 50వేల రూపాయలు విరాళంగా అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఆ పరమశివుని కృపాకటాక్షాలు ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ,గ్రామం సుభిక్షంగా, సంతోషంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ కార్తీక పౌర్ణమి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు,గ్రామ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మండల మరియు గ్రామ నాయకులు,కార్యకర్తలు, ప్రజలు,అభిమానులు పాల్గొన్నారు.





భీమలింగేశ్వర స్వామి ఆలయంలో

కార్తీక పౌర్ణమి ప్రత్యేక పూజలు

భక్తులతో కిటకిటలాడిన సంగం త్రివేణి క్షేత్రం.. దీపాలు వెలిగించిన మహిళలు





వలిగొండ, నవంబర్ 24 (తొలి వార్త) యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం సంగం గ్రామంలోని త్రివేణి సంగమం వద్ద కొలువుదీరిన శ్రీ భీమలింగేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి సందర్భంగా సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. ఈ సందర్భంగా భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ముఖ్యంగా మహిళలు ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో కార్తీక దీపాలను వెలిగించి తమ భక్తిని చాటుకున్నారు. దీపాల వెలుగులతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. కార్తీక మాసంలో అత్యంత పవిత్రమైన కార్తీక పౌర్ణమి రోజున భీమలింగేశ్వర స్వామిని దర్శించుకోవడం విశేషమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు. భక్తుల రాకతో సంగం త్రివేణి క్షేత్రం పండుగ వాతావరణాన్ని సంతరించుకుంది.

పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ అందజేత.

కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్.

ఖమ్మం నవంబర్ 24 తొలి వార్త. పెద్దగోపతి గ్రామపంచాయతీ పరిధిలో ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలకు ప్రిపేరవుతున్న యువతకు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి కొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు పిఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో



మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తంబూరు దయాకర్‌రెడ్డి రైట్ ఛాయిస్ కిరణ్ పాల్గొని ఎస్సై కానిస్టేబుల్ ఉద్యోగాలకు సిద్ధమవుతున్న పెద్దగోపతి గ్రామానికి చెందిన దాసరి వంశీ అనంతరం గ్రామానికి చెందిన వంశీ బో ట్లకుంట గ్రామానికి చెందిన యువతకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో దయాకర్ రెడ్డి తో పాటు కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్ యువతకు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యువత ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని ఆకాంక్షించారు. యువతకు విద్యాపరంగా ప్రోత్సాహం అందిస్తూ వారి భవిష్యత్తుకు అండగా నిలబడటం అభినందనీయమని తెలిపారు. యువత విజయం సాధించాలని లక్ష్యంతో మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి చేపడుతున్న కార్యక్రమం పట్ల స్థానిక యువత హర్ష వ్యక్తం చేశారు.

శివనామ స్మరణతో మార్మోగిన పాల్వాయి శివాలయం..

భక్తులతో కిటకిటలాడిన ఆలయం!





గుర్రంపోడు నవంబర్ 24 (తొలివార్త): కార్తీక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్వాయి గ్రామంలోని శివాలయం భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే తండోపతండాలుగా భక్తులు ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ పూజారి నిమ్మగడ్డ సత్యనారాయణ ఆధ్వర్యంలో శివుడికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు, పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని మహిళలు ఆలయంలో దీపారాధనలు చేసి, శివనామ స్మరణతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కుటుంబాలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని స్వామివారిని ప్రార్థించారు. శివనామ సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. కార్తీక పౌర్ణమి సందర్భంగా రోజంతా ఆలయానికి భక్తుల రాకపోకలు కొనసాగాయి.

ఉచిత మెగా ఆరోగ్య శిబిరం



హైదరాబాద్; నవంబర్ 24: (తొలి వార్త) గోర్ మళవ్ -- 2026 సందర్భంగా వసూరామ్ తండాలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం విజయవంతం మెదక్ జిల్లా, కొల్చారం మండలం, వసూరామ్ తండాలో గోర్ మళవ్ -- 2026 సందర్భంగా కేసులా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో, వజ్ర హాస్పిటల్, యశోద హాస్పిటల్ సౌజన్యంతో ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.గిరిజన మరియు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే సదుద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు, అవసరమైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆరోగ్యంపై విలువైన అవగాహన కల్పించారు.ఈ ఆరోగ్య శిబిరం విజయవంతం కావడానికి తమ విలువైన సేవలను అందించిన వైద్య బృందాలకు, నిర్వాహకులకు, స్వచ్ఛంద కార్యకర్తలకు అలాగే సహకరించిన ప్రతి ఒక్కరికీ కేసుల చారిటబుల్ ట్రస్ట్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. మా లక్ష్యం: ఆరోగ్యవంతమైన సమాజం, సేవాభావంతో కూడిన సమాజ నిర్మాణమని ట్రస్ట్ సభ్యులు తెలిపారు.

దొంగ దెబ్బ తీస్తున్న డెంగీ ఈ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయొద్దంటున్న వైద్యులు

తెలంగాణలో డెంగీ, ఇన్‌ఫ్లూయెంజా కేసులు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో దోమల నియంత్రణ, వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.డెంగీ జ్వరం దొంగ దెబ్బ తీస్తోంది. వాతావరణ మార్పులతో ఇన్‌ఫ్లుయింజా ఎ, బి కేసులు వ్యాపిస్తున్నాయి. కొందరిలో వీటితో పాటు డెంగీ కలిసి దాడి చేస్తోంది. డెంగీ, ఇన్‌ఫ్లుయింజా లక్షణాలు ఒకేలా ఉండటంతో రోగులు 48 నుంచి 72 గంటల వరకు ఆసుపత్రికి రావడానికి ఆలస్యం చేస్తున్నారని వైద్యులు చెబుతున్నారు. ఫలితంగా వారి ప్లేట్‌లెట్లు పడిపోవడం, తీవ్రమైన అలసట, రక్తస్రావం, శ్వాసకోశ సమస్యలతో ఆసుపత్రులకు వస్తున్నారని అంటున్నారు.ఈ సీజన్‌లో డెంగీ సాధారణ లక్షణాలకు భిన్నంగా (ఎటిపికల్ డెంగీ) కనిపిస్తోందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కామినేని కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ శ్రీకృష్ణ రాఘవేంద్ర బొద్దు అన్నారు. వాస్తవానికి శీతాకాలంలో దోమల వ్యాప్తి తగ్గడంతో డెంగీ కేసులు కూడా తగ్గుతాయి. హైదరాబాద్ నగరంలో చలి పెరుగుతున్నప్పటికీ డెంగీ కేసులు తగ్గడం లేదని ఆయన అన్నారు.ఒక ప్రైవేట్ ఉద్యోగి మూడు రోజులుగా తేలిక పాటి జ్వరం, దగ్గు, జలుబు, కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. ఇది సాధారణ ఫ్లూ అనుకుని ఇంట్లోనే ఉండి చికిత్స తీసుకున్నాడు. నాలుగో రోజు మరింత నీరసంగా మారడంతో వైద్యుడిని సంప్రదించాడు. రక్త పరీక్షలు చేయగా, ప్లేట్‌లెట్లు గణనీయంగా పడిపోయాయి. వైద్యులు డెంగీగా నిర్ధారించారు.



హైదరాబాద్‌లో 500 కేసులు నమోదైనట్లు అంచనా

ప్రస్తుతం గ్రేటర్‌లో డెంగీ కేసులు అంత ఎక్కువగా లేవు. కానీ అవి అడపా దడపా నమోదవుతున్నాయి. ఈ లక్షణాలతో నెలకు 50 మంది వరకు నల్లకుంట ఫీవర్ ఆసుపత్రిలో చేరుతున్నారు. ఇప్పటివరకు హైదరాబాద్‌లో 500 కేసులు నమోదైనట్లు అంచనా. వైద్య, ఆరోగ్య శాఖ కచ్చితమైన సమాచారాన్ని విడుదల చేయడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.కేసుల సరళిని బట్టి దోమల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి. వర్షాలు లేకపోయినప్పటికీ తాగు నీరు, మురుగు నీటి లీకేజీలు, తెరిచి ఉన్న మురుగు కాలువల కారణంగా దోమల వ్యాప్తి పెరుగుతోంది. మూసీ పరివాహక ప్రాంతంలో ఈ పరిస్థితి మరింత ఎక్కువగా ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.

వాటి మధ్య ఉన్న తేడాను గుర్తించాలి

హైదరాబాద్‌లో ప్రధానంగా ఇన్‌ఫ్లుయింజా టైప్ ఎ, బి రకాలు వ్యాపిస్తున్నాయి. టైప్ 'ఎ' వల్ల అకస్మాత్తుగా అధిక జ్వరం, తీవ్రమైన ఒళ్లు నొప్పులు, 2 నుంచి 3 వారాల పాటు పొడి దగ్గు ఉంటాయి. 'బి' టైప్‌లో పిల్లలు తీవ్రమైన కాలు నొప్పి, వాంతులు, విరేచనాలతో బాధపడతారు. ఇంట్లో ఒక వ్యక్తికి ఈ వ్యాధి సోకితే అది ఇతరులకు వ్యాపించవచ్చు. సాధారణ చికిత్సతో ఇది 3-4 రోజుల్లో తగ్గిపోతుంది. ఒకవేళ డెంగీ ఉంటే నిర్లక్ష్యం చేయకుండా ఆసుపత్రిలో చేర్పించాలి.

పరిసరాల పరిశుభ్రతను పాటించండి

ఇంటి చుట్టుపక్కల, డాబాపై ఉండే పాత టైర్లు, కొబ్బరి చిప్పలు, పూల కుండీలు, పగిలిన పాత్రల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలి. పాత్రలను శుభ్రపరచడం, వాటర్ కూలర్లు, డ్రమ్ములు, పెంపుడు జంతువుల నీటి గిన్నెలను వారానికి ఒకసారి పూర్తిగా ఖాళీ చేసి, లోపల రుద్ది కడగడం చేయాలని సూచిస్తున్నారు. నీటి ట్యాంకులపై ఎప్పుడూ మూతలు బిగుతుగా ఉంచుకోవాలని, పిల్లలు బయటకు వెళ్లేటపుడు పొడవాటి చొక్కాలు, టీ షర్ట్‌లు వేయాలని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు.

అన్నవరంలో ఘనంగా
గిరిప్రదక్షిణ భారీగా తరలివచ్చిన భక్తులు



అన్నవరంలో సత్యనారాయణ స్వామి గిరిప్రదక్షిణ మహోత్సవం అత్యంత వేడుకగా ప్రారంభమైంది. సత్యదేవుని నామస్మరణతో సత్యగిరులు మార్మోగాయి.పవిత్ర కార్తిక పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇవాళ అన్నవరం సత్యనారాయణ స్వామి వారి గిరిప్రదక్షిణ మహోత్సవం అత్యంత వైభవంగా ప్రారంభమైంది. స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను పల్లకిలో కొండ దిగువున తొలి పావంచాల వద్దకు తీసుకొచ్చారు. తిరుచ్చిపై ఆసీనులను చేసి సుందరంగా అలంకరించి వైదిక బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ తర్వాత గిరిప్రదక్షిణ మహోత్సవాన్ని దేవస్థానం ఛైర్మన్ రోహిత్, ఈవో చక్రధర్ రావు, ఆర్ జేసీ త్రినాథరావు తదితరుల టెంకాయ కొట్టి గిరిప్రదక్షిణను ప్రారంభించారు. గిరి ప్రదక్షిణ చేసేందుకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. సత్యదేవుని నామస్మరణతో సత్యగిరులు మార్మోగాయి.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని జిల్లా యంత్రాంగం, దేవస్థానం అధికారులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మొత్తం 8.2 కిలోమీటర్ల మేర సాగే ఈ గిరిప్రదక్షిణ మార్గంలో 3.9 కిలోమీటర్లు తారు రోడ్డు కాగా, మిగిలిన 4.3 కిలోమీటర్లు గ్రావెల్ రోడ్డు ఉంది. ఈ క్రమంలోనే చెప్పులు లేకుండా నడిచే భక్తుల కాళ్లకు రాళ్లు గుచ్చుకోకుండా గ్రావెల్ మార్గాన్ని పూర్తిగా చదును చేసి, శుభ్రపరిచారు. అంతేకాకుండా మార్గమధ్యలో దుమ్ము లేవకుండా నీళ్లతో తడిపి, భక్తులు సుఖంగా నడిచేందుకు వీలుగా ఎండుగడ్డిని పరిచారు.మార్గమధ్యలో పలుచోట్ల తాగునీటి కేంద్రాలు, అల్పాహారం, ఆహార పంపిణీ స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. ఎక్కడికక్కడ తాత్కాలిక మరుగుదొడ్లు, మూత్ర విసర్జన శాలలను అందుబాటులోకి తెచ్చారు. నడకలో అలసిపోయే వారికి, అత్యవసర చికిత్స అవసరమైన వారికి తక్షణ వైద్యం అందించేందుకు పలు ప్రదేశాల్లో ప్రత్యేక వైద్య శిబిరాలు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు.కట్టుదిట్టమైన భద్రత: వేలాది మంది భక్తులు తరలివచ్చిన నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది. కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అధికారుల బృందంతో కలిసి భద్రతా ఏర్పాట్లను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. ఒక డీఎస్పీ పర్యవేక్షణలో ముగ్గురు సీఐలు, 10 మంది ఎస్సైలు, సుమారు 150 నుంచి 200 మంది కానిస్టేబుళ్లతో బందోబస్తు ఏర్పాటు చేశారు. వీరికి అదనంగా, అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు 50 మంది ఎస్‌డీఆర్ఎఫ్ సిబ్బందిని కూడా మోహరించారు. మరోవైపు ట్రాఫిక్ నియంత్రణతో పాటు భక్తుల రద్దీని క్రమబద్ధీకరిస్తున్నారు.

కృష్ణా డెల్టాకు నీటి కేటాయింపులు రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి నీటి వాడకంపై సోమవారం కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీలో ఏకాభిప్రాయం కుదరలేదు.

కేఆర్ఎంబీ సమావేశం

కృష్ణా డెల్టాకు నీటి విడుదల కోసం ఏపీ జలవనరుల శాఖ అధికారులు పట్టు పట్టడటం దానికి తెలంగాణ అధికారులు ససేమిరా అనడంతో సాగర్ నుంచి నీటి విడుదలపై ఏకాభిప్రాయం రాలేదు. మాకు ఇవ్వకుంటే మీరు తీసుకోవడం కుదరదని తెలంగాణకు ఏపీ అధికారులు చెప్పడంతో త్రిసభ్య కమిటీ భేటీలో నిర్ణయం తేలలేదు.నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి నీటి వాడకంపై సోమవారం కృష్ణా బోర్డు త్రిసభ్య కమిటీ భేటీలో ఏకాభిప్రాయం కుదరలేదు. రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఎప్పటికప్పుడు నీటి అవసరాలపై చర్చించుకుని, పరిష్కరించుకునేందుకు త్రిసభ్య కమిటీ ఎప్పుడో ఏర్పాటైంది. ఈ మేరకు బోర్డు సభ్య కార్యదర్శి కాంబోజు సతీశ్, ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి, తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ రమేశ్‌బాబు సోమవారం సమావేశమయ్యారు. వీరి మధ్య రెండు విడతలు చర్చలు జరిగినా ఎలాంటి నిర్ణయాలూ తీసుకోలేదు.కృష్ణా డెల్టాకు నీటి కేటాయింపులపై రెండు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయాలు తలెత్తడంతో సమావేశం ఫలవంతం కాలేదు. శ్రీశైలం నీటి వాడకంపై ఈ సమావేశంలో ఎలాంటి ప్రస్తావనా రాలేదు. నాగార్జునసాగర్‌లో ప్రస్తుతం 45 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. వచ్చే మూడు నెలల పాటు నీటి వాడకంపై ఈ సమావేశం ప్రధానంగా దృష్టి సారించింది. హైదరాబాద్ తాగునీటి అవసరాలకు 6 టీఎంసీలు, నాగార్జునసాగర్ కాలువలకు 15 టీఎంసీలు అవసరమని తెలంగాణ కోరింది. అదే సమయంలో ఆంధ్రప్రదేశ్ నాగార్జునసాగర్ కుడి కాలువ అవసరాలకు 8 టీఎంసీలు, ఎడమ కాలువకు సంబంధించి ఒక టీఎంసీ అడిగింది. కృష్ణా డెల్టా వ్యవస్థకు 10 టీఎంసీలు ఇవ్వాలని కోరింది.నీరు తీసుకునేందుకు వీలు లేదు : కృష్ణా డెల్టాకు నీరు తీసుకునేందుకు వీలు లేదని తెలంగాణ అధికారులు వాదించారు. పట్టిసీమ నుంచి నీరు తీసుకుంటున్నందున మరోవైపు పులిచింతలలో నీరున్నందున కృష్ణా డెల్టాకు ఎలా అడుగుతారనేది తెలంగాణ అధికారుల వాదన. పాత నీటిపారుదల వ్యవస్థలైన నెట్టెంపాడు, జూరాలలో వ్యవసాయం చేస్తూ అదే తరహాలో నిలిచే కృష్ణా డెల్టాకు నీరు ఇవ్వబోమని ఎలా అంటారని ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి ప్రశ్నించారు.పట్టిసీమ నుంచి నీరు తీసుకొని మొత్తం కృష్ణా నది పరీవాహకంపైనే తాము ఒత్తిడి తగ్గించామని ఏపీ ఇంజినీర్ ఇన్ చీఫ్ నరసింహమూర్తి చెప్పారు. కృష్ణా డెల్టా ఎప్పుడో పాత వ్యవస్థ అన్న గౌరవంతో అడిగిన కొద్దిపాటి నీరైనా ఇవ్వబోమంటే ఎలా అని నిలదీశారు. తాము 10 టీఎంసీలు అడిగామని, కనీసం 6 టీఎంసీలకైనా అంగీకరించాలని కోరారు. ఒకవేళ ఇప్పుడు



ఇవ్వకున్నా ఫిబ్రవరిలో తీసుకునేందుకైనా అంగీకరించి, మినిట్స్‌లో నమోదు చేయాలని పట్టుపట్టారు. నాగార్జునసాగర్ ఎడమ కాలువకు ఈ మధ్యే నీరు తీసుకున్నందున కొద్దికాలం ఆగి తీసుకోవాలని కూడా ఏపీ అధికారులు పేర్కొన్నారు.నాగార్జునసాగర్ కుడి కాలువకు 8 టీఎంసీలు ఎందుకని తెలంగాణ అధికారులు ప్రశ్నించారు. అక్కడ ఉన్న జనాభా ఎంత తాగునీటికి ఎంత నీరు అవసరమని అడిగారు. హైదరాబాద్ తాగునీటి అవసరాల విషయంలో ఆంధ్రప్రదేశ్ ఎలాంటి అభ్యంతరాలు వ్యక్తం చేయలేదు. కృష్ణా డెల్టాకు నీరు తీసుకునేందుకు తెలంగాణ అధికారులు అంగీకరించకపోవడంతో అక్కడికి నీటి కేటాయింపులకు ఏపీ అంగీకరించలేదు. తుది నిర్ణయాలేవీ తీసుకోకుండానే సమావేశాన్ని ముగించారు.

విజయనగరం జిల్లాలో రోడ్డు ప్రమాదం ఐదుగురు మృతి



విజయనగరం జిల్లాలో రోడ్డు ప్రమాదం జరిగింది. భోగాపురం-నుందరపేట మార్గంలో ఆగి ఉన్న ట్యాంకర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో ఐదుగురు మృతి చెందారు. విజయనగరం జిల్లాలో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. భోగాపురం-సుందరపేట మార్గంలో ఆగి ఉన్న ఆయిల్ ట్యాంకర్‌ను కారు ఢీకొట్టింది. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఘటనాస్థలిలో నలుగురు మృతిచెందగా మరొకరు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. ప్రమాద తీవ్రతకు వాహనం నుజ్జునుజ్జు అయింది. దీనిపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.స్థానికుల సహాయంతో అతికష్టం మీద మృతదేహాలను వెలికితీశారు. అనంతరం తీవ్రంగా గాయపడిన బాధితుడిని ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించారు. మృతులు విశాఖ జిల్లా సంగివలస, మధురవాడకు చెందిన దంపతులు బొర్రా సతీశ్, శాంతితో పాటు కొండపు సూరిబాబు, వంగలపూడి శ్రీను, కుసుమ రంజనిగా గుర్తించారు. వీరంతా శ్రీముఖలింగం దర్శించుకొని కారులో తిరిగివెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుందని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

భోగాపురం రోడ్డు ప్రమాదంపై మంత్రుల విచారం

భోగాపురం రోడ్డు ప్రమాదంపై మంత్రి లోకేశ్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చెప్పారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. భోగాపురం రోడ్డు ప్రమాదంపై చేసిన పల్లా శ్రీనివాసరావు విచారం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు.భోగాపురం రోడ్డు ప్రమాదంపై మంత్రులు అచ్చెన్నాయుడు, కొండపల్లి శ్రీనివాస్, అనిత, మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి, బీసీ జనార్దన్‌రెడ్డి విచారం వ్యక్తం చేశారు. మృతుల కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసానిచ్చారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు.రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

ఫస్టియర్‌లో బోర్డ్ ఎగ్జామ్స్ ఉండాలా వద్దా విద్యాశాఖలో 'ఇంటర్ విలీనం' నేపథ్యంలో చర్చ

పాఠశాల విద్యలో 'ఇంటర్'ను విలీనం చేస్తామని ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. దీంతో పదకొండో తరగతి పరీక్షల అంశంపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.పాఠశాల విద్యలో 'ఇంటర్'ను విలీనం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇకపై ఇంటర్మీడియట్‌కు బదులుగా 11, 12వ తరగతులుగా పిలుస్తామని ప్రకటించిన నేపథ్యంలో ఇప్పుడు అందరి మదిలో ఓ ప్రశ్న తలెత్తుతోంది. 11వ తరగతికి బోర్డు పరీక్షలు ఉంటాయా లేదా అనే అంశంపై రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, కళాశాల యాజమాన్యాల్లో విస్తృతంగా చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తుది నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది. ఈ విషయమై ఇప్పటి వరకు అధికారికంగా ఎలాంటి ప్రకటనా రాలేదు.

విలీన ప్రక్రియ కొలిక్కి వస్తేనే

అయితే 11వ తరగతికి బోర్డు పరీక్షలు ఉండవన్న అభిప్రాయమే ఎక్కువ మందిలో ఉందని విద్యాశాఖకు చెందిన ఓ సీనియర్ అధికారి తెలిపారు. విలీన ప్రక్రియ కొలిక్కి వస్తేనే ఇతర అంశాలపై స్పష్టత వస్తుందని విద్యాశాఖ వర్గాలు చెబుతున్నాయి. విలీనంపై ముసాయిదా నివేదికను వెబ్‌సైట్‌లో ఉంచినప్పుడు పరీక్షల అంశంపై ప్రజాభిప్రాయం తీసుకోనున్నారు. మొత్తానికి తరగతి బోర్డు పరీక్షలు ఉండాలా వద్దా అనే విషయమై నిపుణులతో పాటు అధికార వర్గాల్లోనూ భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు తెలుస్తోంది.

పరీక్షలు ఎందుకు ఉండకూడదు



10 నుంచి 12వ తరగతి వరకు వరుసగా మూడు సంవత్సరాల పాటు విద్యార్థులకు బోర్డు పరీక్షలు నిర్వహిస్తే విద్యార్థులు ఒత్తిడికి గురవుతున్నారు. అందువల్ల 11వ తరగతికి పరీక్షలు ఉండకూడదు. సీబీఎస్ఈ, ఐసీఎస్ఈలతో సహా అనేక దేశాల్లో 11వ తరగతికి బోర్డు పరీక్షలు లేవు. కానీ పాఠశాల స్థాయిలో పరీక్షలు తప్పనిసరిగా జరుగుతాయి.11వ తరగతి పరీక్షలను రద్దు చేయాలని తెలంగాణ విద్యా కమిషన్ సూచించింది. దీనికి బదులుగా ఆ సంవత్సరం లోతైన అవగాహనను పెంచడం, ప్రాక్టికల్స్ నిర్వహించడంపై దృష్టి పెట్టాలని తెలిపింది. విద్య అనేది కేవలం పరీక్షలు, మార్కుల కోసం కాదు. తమిళనాడు కూడా గత విద్యా సంవత్సరం (2025-26) నుంచి 11వ తరగతి పరీక్షలను రద్దు చేసింది.

పరీక్షలు ఎందుకు ఉండాలంటే

సీబీఎస్ఈ, ఐసీఎస్ఈ సిలబస్ చదివే వారిలో అధిక శాతం మంది ఎగువ మధ్య తరగతి కుటుంబాల పిల్లలే ఉన్నారు. వారిపై తల్లిదండ్రుల పర్యవేక్షణ ఉంటుంది. విద్యార్థులూ సొంతంగా చదువుకుంటారు. అయితే రాష్ట్రంలో పరిస్థితులు అందుకు భిన్నంగా ఉంటాయి. ముఖ్యంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చేరే విద్యార్థుల్లో 90 శాతానికి పైగా పేద కుటుంబాలకు చెందిన వారే ఉంటారు.గురుకులాలు, రెసిడెన్షియల్ కళాశాలలను పక్కన పెడితే, ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో విద్యార్థుల సగటు హాజరు 65 శాతానికి మించడం లేదు. తల్లిదండ్రుల పర్యవేక్షణ కూడా తక్కువగా ఉంటుంది. ఈ నేపథ్యంలో '11'వ తరగతికి పరీక్షలు లేకపోతే, హాజరు శాతం మరింత తగ్గే అవకాశం ఉంది. విద్యార్థులు 11వ తరగతిలో ఉత్తీర్ణులైతే, 12వ తరగతి పరీక్షలను ఆత్మవిశ్వాసంతో రాస్తారు.10వ తరగతితో పోలిస్తే, ఇంటర్ లేదా 12వ తరగతి సిలబస్ మూడు నుంచి నాలుగు రెట్లు ఎక్కువగా ఉంటుంది. బోర్డు పరీక్షలు లేకపోతే విద్యార్థులు సిలబస్‌ను తేలికగా తీసుకుంటారు.ఇంటర్ మార్చి పరీక్షల్లో రెండవ సంవత్సరం జనరల్‌లో ఉత్తీర్ణత శాతం 75.61 కాగా మొదటి సంవత్సరం జనరల్‌లో కేవలం 66.94 శాతం మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ఇక మొదటి సంవత్సరం బోర్డు పరీక్షలు లేకపోతే, ఉత్తీర్ణత శాతం మరింత తగ్గుతుంది.11వ తరగతి సిలబస్‌ను చదవకపోతే విద్యార్థులకు 12వ తరగతి సిలబస్ అర్థం కాదు. దీనికి అదనంగా జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్, సీయూఈటీ వంటి ప్రవేశ పరీక్షలను రెండేళ్ల సిలబస్ ఆధారంగా నిర్వహిస్తారు.ఈ పరీక్షలు లేకపోతే అనేక కార్పొరేట్ కళాశాలలు కేవలం ప్రవేశ పరీక్షలపైనే దృష్టి పెట్టే అవకాశం ఉంది.

ఏపీలో కార్తిక పౌర్ణమి శోభ భక్తులతో కిటకిటలాడుతున్న శైవక్షేత్రాలు



కార్తిక పౌర్ణమి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తులతో శైవక్షేత్రాలు కిటకిటలాడాయి. మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు.కార్తిక పౌర్ణమి సందర్భంగా ఏపీలో ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. భక్తులతో శైవక్షేత్రాలు కిటకిటలాడుతున్నాయి. మహిళలు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. సముద్ర స్నానాలకు భక్తులు పోటెత్తారు. శివనామ స్మరణలో తరించారు. మార్కాపురం జిల్లా యర్రగొండపాలెంలోని శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయం భక్తులతో కిటకిటలాడింది. మహిళలు వేకువజామునే పుణ్య స్నానాలు ఆచరించారు. ఆలయ ప్రాంగణంలో భక్తిశ్రద్ధలతో ప్రమిదలతో కార్తిక దీపారాధన చేశారు. ఆలయ ప్రాంగణంలోని ధ్వజస్తంభం, రావి చెట్టు దగ్గర దీపాలు వెలిగించారు. జ్యోతి స్వరూపుడైన ఓం కారేశ్వరుడికి దీపాలతో ప్రతేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణమంత శివనామస్మరణతో మార్మోగిపోయింది.కార్తిక పూర్ణిమ సందర్భంగా భక్తుల పుణ్య స్నానాలతో రాజమహేంద్రవరంలో గోదావరి తీరం కిటకిటలాడింది. పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున వచ్చిన భక్తులు పుష్కర ఘాట్, కోటిలింగాల ఘాట్, సర్వపతి, గౌతమి ఘాట్లలో నదీ స్నానాలు ఆచరించి సమీపంలో ఉన్న దేవాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు.శివనామస్మరణతో మార్మోగుతున్న ఆలయాలు : ఎన్టీఆర్ జిల్లా యనమలకుదురు రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో కార్తిక పౌర్ణమి సందర్భంగా భక్తులతో కిటకిటలాడింది. తెల్లవారుజాము నుంచే భక్తులు దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు, దీపారాధనలు, శివనామస్మరణలతో ఆలయం మారుమోగింది.బాపట్ల జిల్లా చీరాల వేటపాలెం చిన్నగంజాం సముద్రం తీరాల్లో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. పల్నాడు, గుంటూరు, ప్రకాశం జిల్లా, తెలంగాణ ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకలతో సముద్రతీరాలు కిటకిటలాడాయి. మహిళలు తీరంలో కార్తిక దీపం వెలిగించి మొక్కులు చెల్లించుకుని సముద్రంలో దీపాలు వదిలారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేటలో తెల్లవారుజాము నుంచే మహిళాలు శివాలయాలకు చేరుకుని కార్తిక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారికి రుద్రాభిషేకం, బిల్వార్చన, కుంకుమార్చనలు నిర్వహించారు. భక్తుల రద్దీకి తగిన విధంగా ఆలయ నిర్వాహకులు, పోలీసులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.కార్తిక పౌర్ణమి పురస్కరించుకుని తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర ఆలయంలో శ్రీ వాయులింగేశ్వరస్వామి సమేత శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి ఉత్సవం నిర్వహించారు. ఆలయంలోని అలంకార మండపంలో ఉత్సవమూర్తులకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించిన అనంతరం వేద పండితుల మంత్రోచారణలతో దీప దూప నైవేద్యాలను సమర్పించారు. దేవతామూర్తులను ఊరేగించారు. అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శివనామ స్మరణలతో ఆదిదంపతులను దర్శించుకున్నారు.

అట్టహాసంగా ప్రారంభమైన రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్
మీట్ ప్రతిభను చాటేందుకు సిద్ధమైన 400 మంది ఖాకీలు

హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో '3వ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్-2026' ఘనంగా ప్రారంభమైంది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 400కు పైగా పోలీసులు పాల్గొననున్నారు.



నేర పరిశోధనలో తెలంగాణ పోలీసులు వరుసగా మూడుసార్లు జాతీయ స్థాయిలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌గా నిలిచారు. ప్రతి పోటీలోనూ అగ్రస్థానంలో నిలిచి సత్తా చాటిన మన ఖాకీలు, ఇప్పుడు మరోసారి తమ నైపుణ్యానికి పదును పెడుతున్నారు. హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీ వేదికగా '3వ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్-2026' అట్టహాసంగా ప్రారంభమైంది. నూతన నేర చట్టాల అమలు, 'ఇ-సాక్ష్య' సేకరణ వంటి కీలక అంశాలతో సాగుతున్న ఈ 4 రోజుల పోటీల విశేషాలు మీకోసం.నేరస్థులను పట్టుకోవడంలోనే కాదు శాస్త్రీయ ఆధారాలను సేకరించడంలోనూ తెలంగాణ పోలీసులదే అగ్రస్థానమని హైదరాబాద్ సీపీ మహేశ్ భగవత్ పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని ఆర్‌బీవీఆర్ఆర్ తెలంగాణ పోలీస్ అకాడమీలో '3వ రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్-2026' సోమవారం ఘనంగా సాగింది. ఈ వేదికకు ముఖ్య అతిథిగా హాజరైన హైదరాబాద్ సీపీ మహేశ్ భగవత్ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, పావురాలను ఎగురవేసి పోటీలను లాంఛనంగా ప్రారంభించారు.

ప్రతిభను నిరూపించుకోనున్న 400 మంది

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 16 యూనిట్ల నుంచి సుమారు 400 మంది పోలీస్ సిబ్బంది ఈ మీట్‌లో తమ ప్రతిభను నిరూపించుకోనున్నారు. జోన్-1 నుంచి జోన్-7 వరకు, వివిధ కమిషనరేట్లు, సీఐడీ, ఇంటెలిజెన్స్, ఆక్టోపస్, గ్రే హౌండ్స్, సైబర్ సెక్యూరిటీ బ్యూరో, టీజీఎస్పీ విభాగాల సిబ్బంది ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొంటున్నారు.నూతన చట్టాల ప్రకారం నేర స్థలంలో 'ఇ-సాక్ష్య' యాప్ ద్వారా ఆడియో, వీడియో ఆధారాలను సేకరించడం ఇప్పుడు తప్పనిసరి అయ్యిందని సీపీ మహేశ్ భగవత్ గుర్తు చేశారు. గతంలో కేవలం క్లూస్ టీమ్ మాత్రమే నిర్వహించిన శాస్త్రీయ ఆధారాల సేకరణను ఇప్పుడు ప్రతి పోలీస్ స్టేషన్ స్థాయిలో సిబ్బంది సమర్థవంతంగా నిర్వర్తించాల్సిన అవసరం ఉందన్నారు. ఇందుకు ఈ డ్యూటీ మీట్ ఎంతో దోహదపడుతుందని ఆయన స్పష్టం చేశారు.

జాతీయ స్థాయిలో సత్తా చాటే అవకాశం

రాబోయే 3 రోజుల పాటు ఆరు ప్రధాన విభాగాల్లో మొత్తం 21 అంశాల్లో పోటీలు జరగనున్నాయని సీపీ మహేశ్ భగవత్ తెలిపారు. ఈ రాష్ట్ర స్థాయి డ్యూటీ మీట్‌లో ప్రతిభ కనబరిచిన వారికి జాతీయ స్థాయిలో సత్తా చాటే అవకాశం దక్కనుందని స్పష్టం చేశారు. వరుసగా మూడు అఖిల భారత పోలీస్ డ్యూటీ మీట్‌లలో ఓవరాల్ ఛాంపియన్‌షిప్ కైవసం చేసుకున్న తెలంగాణ పోలీస్ శాఖ, రాబోయే జాతీయ పోటీల్లోనూ అదే విజయపరంపరను కొనసాగించాలని ఆయన ఆకాంక్షించారు.తెలంగాణలో 16 యూనిట్ల నుంచి 400 మంది పోలీస్ సిబ్బంది రాష్ట్ర పోలీస్ డ్యూటీ మీట్-2026

పాలకూర తింటే "హైబీపీ" తగ్గుతుందా - నిపుణుల సమాధానమిదే

ఏటా పెరుగుతోన్న అధిక రక్తపోటు కేసులు

హైబీపీతో గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి ప్రమాదకర వ్యాధులు

మన దేశంలో మెజార్టీ ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యల్లో అధిక రక్తపోటు ఒకటి. దీని బారిన పడుతున్న వారి సంఖ్య ప్రతి సంవత్సరం పెరుగుతూనే ఉంది. ఇక రక్తపోటు ఎక్కువైతే గుండె జబ్బులు, బ్రెయిన్ స్ట్రోక్ వంటి ప్రమాదకరమైన వ్యాధుల ముప్పు పొంచి ఉందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, హైబీపీని అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యమంటున్నారు. ఈ క్రమంలోనే డైట్‌లో వివిధ రకాల ఆహారాలను చేర్చుకుంటుంటారు. అందులో పాలకూర కూడా ఒకటి. ఇంతకీ, పాలకూర తీసుకుంటే హైబీపీ తగ్గుతుందా అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.రక్తపోటు నియంత్రణ అనగానే చాలా మందికి ఉప్పు, పచ్చళ్లు, చిరుతిళ్లు తగ్గించుకోవటం వంటివే గుర్తుకొస్తాయి. కానీ వీటిని మానుకోవడంతో పాటు బీట్‌రూట్, చేపలు, గింజధాన్యాలు, అరటి పండు, చిలగడ దుంప, వెల్లుల్లి, పప్పుల వంటి వాటిని ఆహారంలో చేర్చుకోవాలంటున్నారు. ముఖ్యంగా చవకగా, తేలికగా అందుబాటులో ఉండే పాలకూరను డైట్‌లో యాడ్ చేసుకోవాలంటున్నారు. ఇందులోని పోషకాలు రక్తపోటు తగ్గటానికి గణనీయంగా తోడ్పడుతాయని.. దీనిలోని అత్యవసర ఖనిజాలు, పీచు, యాంటీఆక్సిడెంట్లు గుండె ఆరోగ్యానికి ఎంతగానో దోహదం చేస్తాయంటున్నారు.హైబీపీకి పాలకూరకు సంబంధం ఏంటి: పాలకూరలో ఉండే కొన్ని ప్రధాన పోషకాలు హైబీపీని తగ్గించడంలో సహాయపడతాయని చెబుతున్నారు.పొటాషియం మేలు: పొటాషియంను సోడియంకు సహజ ప్రత్యామ్నాయమని



చెప్పుకోవచ్చని, పాలకూరలో ఇది దండిగా ఉంటుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. వంద గ్రాముల పాలకూరలో 558 మి.గ్రా. పొటాషియం లభిస్తుందని.. ఇది మితిమీరిన సోడియంకు కళ్లెం వేస్తుందంటున్నారు. మూత్రం ద్వారా సోడియాన్ని బయటకు వెళ్లగొట్టటానికి కిడ్నీలకు సాయం చేస్తుందని.. రక్తనాళాల గోడలు విప్పారేలా చూస్తుందంటున్నారు. సోడియం తగ్గిందంటే ప్రవహించే రక్తంలో ద్రవ మోతాదు తగ్గుతుందని.. రక్తనాళాల గోడలు విప్పారితే లోపల పీడనమూ పడిపోతుందని.. ఇలా రెండు విధాలా మేలు చేస్తుందంటున్నారు. అయితే పాలకూరను సలాడ్ రూపంలో కాకుండా ఉడికించి తినటం మంచిదని.. దీంతో పొటాషియం మోతాదు ఇంకాస్త పెరుగుతుందంటున్నారు.నైట్రేట్స్ ప్రయోజనం: కూరగాయలతో సహజంగా లభించే నైట్రేట్లు ఎంతో మేలు చేస్తాయని.. వీటి విషయంలో పాలకూరను ప్రత్యేకంగా చెప్పుకోవాలంటున్నారు. వంద గ్రాముల పాలకూరలో సుమారు 250 మి.గ్రా. నుంచి 741 మి.గ్రా. నైట్రేట్లు ఉంటాయంటున్నారు. పాలకూరను తిన్నప్పుడు నోట్లోని బ్యాక్టీరియా నైట్రేట్లను నైట్రైట్స్‌గా మారుస్తాయని.. వీటిని శరీరం నైట్రిక్ ఆక్సైడ్‌గా మార్చుకుం టుందంటున్నారు. ఇది రక్తనాళాల గోడల్లోని మృదువైన కండరాలను వదులయ్యేలా చేస్తుందని.. దీంతో రక్తనాళాలు విప్పారి, రక్తం సాఫీగా ప్రసరిస్తుందని.. ఫలితంగా రక్తపోటు తగ్గుతుందని చెబుతున్నారు.మెగ్నీషియం సాయం: రక్తపోటు విషయంలో పొటాషియంకు లభించినంత ప్రాచుర్యం మెగ్నీషియంకు దక్కలేదు. కానీ ఇది తక్కువదేమీ కాదంటున్నారు నిపుణులు. నైట్రేట్ల మాదిరిగానే మెగ్నీషియం కూడా రక్తనాళాల గోడల కండరాలను వదులు చేస్తుందంటున్నారు. పాలకూరలో మెగ్నీషియం బాగా ఉంటుందని.. వంద గ్రాముల పాలకూరలో సుమారు 79 మి.గ్రా. ఉంటుందని పేర్కొంటున్నారు.ఖనిజాలకు మించి: ఉడికించిన పాలకూరలో ఫోలేట్, విటమిన్ సి, బీటా కెరటిన్, ఇతర యాంటీఆక్సిడెంట్లూ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. ఇవి కణాలు సజావుగా పనిచేయటానికి తోడ్పడతాయని, విశృంఖల కణాల దాడి నుంచి రక్తనాళాల గోడలను కాపాడతాయంటున్నారు. ఇక విటమిన్ కె, కెరటనాయిడ్లు గుండె, జీవక్రియ ఆరోగ్యానికి దోహదం చేస్తాయని వివరిస్తున్నారు. పీచు విషయానికి వస్తే పేగుల ఆరోగ్యానికి, జీవక్రియలు సరిగా సాగటానికి తోడ్పడుతుందని నిపుణులు పేర్కొంటున్నారు. ఇన్ని ప్రయోజనాలు లభించడం వల్ల పాలకూరను రోజువారీ ఆహారంలో భాగం చేసుకోమని నిపుణులు చెబుతున్నారు.వీళ్లు జాగ్రత్తగా ఉండాలి: కిడ్నీ వ్యాధితో బాధపడేవారు పాలకూర విషయంలో అప్రమత్తంగా ఉండటం మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే వీరి రక్తంలో అప్పటికే పొటాషియం ఎక్కువగా ఉంటుందని.. పాలకూర తీసుకుంటే మరింత అధికమయ్యే అవకాశం అంటున్నారు. అలాగే పొటాషియం మోతాదును పెంచే మందులు వేసుకునేవారూ జాగ్రత్తగా ఉండాలని.. ఇలాంటివారు డాక్టర్ సలహా మేరకే పాలకూరను తినాల్సి ఉంటుందని సూచిస్తున్నారు.

రాత్రిపూట "సాక్సులు" వేసుకుని నిద్రపోతున్నారా మీ బాడీలో జరిగే మార్పులివే

చలికాలంలో రాత్రిపూట సాక్సులు ధరించి నిద్రించే అలవాటు మీకుందా

అయితే, ఈ విషయాలు తెలుసుకోవాల్సిందే!

చలి తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. ముఖ్యంగా రాత్రి పూట చలితో చాలా మంది ఇబ్బందిపడుతున్నారు. అందుకే చలి నుంచి రక్షణ కోసం రాత్రిపూట స్వెటర్లు, మఫ్లర్లు ధరించి నిద్రపోతుంటారు. ఇంక కొంతమంది అయితే నిద్రపోయే ముందు కాళ్లకు సాక్సులు వేసుకుంటుంటారు. ఇవి వేసుకుంటే చలి నుంచి ఉపశమనం లభించడంతో పాటు వెచ్చగా, హాయిగా ఉంటుందని భావిస్తుంటారు. కానీ కొద్దిమంది మాత్రం చర్మ సమస్యలు వస్తాయని అనుకుంటుంటారు. ఈ క్రమంలోనే రాత్రిపూట సాక్సులు వేసుకొని నిద్రించడం ఆరోగ్యానికి మంచిదా కాదా అనే దానిపై నిపుణుల సమాధానం ఏంటో ఈ స్టోరీలో చూద్దాం.సాక్సులు వేసుకుని నిద్రపోవడం మంచిదేనా: చలిని తట్టుకుని హాయిగా నిద్రపోయేందుకు స్వెటర్లు, మఫ్లర్లతో పాటు కాళ్లకు వేసుకునే సాక్సులు కూడా ఉపయోగపడతాయని నిపుణులు చెబుతున్నారు. ఎందుకంటే శరీర ఉష్ణోగ్రత తక్కువగా ఉంటే నిద్ర సరిగ్గా పడుతుందంటున్నారు. ఈ క్రమంలోనే సాక్సులు వేసుకున్నప్పుడు పాదాలు వెచ్చగా మారి, రక్తనాళాలు వెడల్పై శరీరంలోని అదనపు వేడి బయటకు వెళుతుందని, దీంతో శరీర అంతర్గత ఉష్ణోగ్రత తగ్గుతుందంటున్నారు. ఫలితంగా మంచి నిద్ర లభిస్తుందని చెబుతున్నారు. ఇక రాత్రిపూట సాక్సులు ధరించడం వల్ల పాదాల ఉష్ణోగ్రత నియంత్రణలో ఉండి మంచి నిద్రను పొందడంతో పాటు రాత్రిపూట మేల్కొనే సంఖ్య తగ్గినట్లు నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ ఓ అధ్యయనంలో పేర్కొంది.ఈ ప్రయోజనాలు కూడా: రాత్రిపూట సాక్సులు ధరించడం వల్ల మంచి నిద్ర మాత్రమే కాకుండా వివిధ రకాల ప్రయోజనాలు కూడా లభిస్తాయంటున్నారు నిపుణులు. అవేంటంటే.మెరుగైన రక్త ప్రసరణ : చలి కారణంగా రాత్రి పూట పాదాలు చల్లగా అవుతాయి.. దీంతో రక్తనాళాలు సంకోచం చెంది రక్త ప్రసరణ తగ్గే అవకాశం ఉంటుంది. అయితే, రాత్రిపూట కాళ్లకు సాక్సులు వేసుకొని పడుకుంటే రక్తప్రసరణ మెరుగుపడడానికి తోడ్పడుతుందని చెబుతున్నారు. బాడీలో రక్త ప్రసరణ మెరుగ్గా ఉంటే అన్ని అవయవాలకు రక్తం, ఆక్సిజన్ సరఫరా సాఫీగా సాగుతుందని.. ఫలితంగా గుండె, లంగ్స్, కండరాల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.రేనాడ్ సిండ్రోమ్ లక్షణాలు తగ్గడం: రాత్రిపూట సాక్సులు వేసుకోవడం వల్ల రేనాడ్ సిండ్రోమ్ లక్షణాలు తగ్గుతాయని నిపుణులు చెబుతున్నారు. రేనాడ్ సిండ్రోమ్ అనేది చలికి లేదా తీవ్రమైన మానసిక ఒత్తిడికి గురైనప్పుడు చేతి వేళ్లు, కాలి వేళ్లలోని చిన్న రక్తనాళాలు అకస్మాత్తుగా సంకోచించి రక్త ప్రసరణ తగ్గిపోయే ఒక ఆరోగ్య పరిస్థితి అని వివరిస్తున్నారు. కాబట్టి ఈ సిండ్రోమ్ ఉన్నవాళ్లకు రాత్రిపూట సాక్సులు ధరించడం మేలు చేస్తుందని పేర్కొంటున్నారు.పాదాల పగుళ్లను తగ్గించుకోవచ్చు: చలికాలంలో చర్మం పొడిబారి పాదాల పగుళ్ల సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. అలాంటి వారికి కూడా ఈ



పద్ధతి ఉపయోగకరమని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే రాత్రిళ్లు పాదాలకు ఆయిల్ లేదా మాయిశ్చరైజర్ అప్లై చేసి సాక్సులు ధరించి నిద్రిస్తే మంచి ఫలితం ఉంటుందంటున్నారు. ఎందుకంటే సాక్సులు తేమను నిలపడానికి తోడ్పడుతాయని, దీంతో చర్మం మృదువుగా మారుతుందంటున్నారు.ఈ జాగ్రత్తలు తీసుకోవాలి రాత్రిపూట సాక్సులు ధరించడం మంచిదని నిపుణులు చెబుతున్నా.. పలు జాగ్రత్తలు తీసుకుంటేనే ఫలితం ఉంటుందంటున్నారు. అవేంటంటే.సాక్స్‌లు ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలంటున్నారు. ఎందుకంటే మురికి సాక్స్‌లు వేసుకుంటే, ఇన్ఫెక్షన్స్ వచ్చే ఛాన్స్ ఉంటుందని హెచ్చరిస్తున్నారు.మరీ టైట్‌గా ఉండే సాక్సులు వేసుకోకపోవడం బెటర్ అని చెబుతున్నారు. టైట్‌గా ఉండేవి ధరిస్తే రక్తప్రసరణకు ఆటంకం కలగవచ్చంటున్నారు. కాబట్టి, వీలైనంత వరకు వదులుగా, శుభ్రంగా ఉండే సాక్సులు వేసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

మూత్రం ఆపడం ఎంతవరకు సేఫ్ వైద్యులు చెబుతున్న నిజాలు

మూత్రాశయం 500-600 ఎంఎల్ వరకు నిల్వ చేసుకోగలదు

పావు వంతు నిండగానే మెదడుకు విసర్జన సంకేతాలు

8-9 గంటల వరకు ఆపినా పెద్దగా హాని ఉండకపోవచ్చంటున్న డాక్టర్లు

అలవాటుగా ఆపుకుంటే యూటీఐ ఇన్ఫెక్షన్ల ప్రమాదం

అత్యంత అరుదైన కేసుల్లో మూత్రాశయం చిట్లే ప్రమాదం

బిజీ లైఫ్‌లో ప్రయాణాలు, ఆఫీస్ మీటింగులు లేదా సరైన వాష్‌రూమ్ దొరక్కపోవడం వల్ల చాలామంది మూత్ర విసర్జనను వాయిదా వేస్తుంటారు. గంట రెండు గంటలు ఆపుకోవడం వల్ల తక్షణమే పెద్ద నష్టం జరగకపోయినా, ఇదే పనిగా గంటల తరబడి ఆపుకోవడం లేదా రోజంతా మూత్రానికి వెళ్లకుండా ఉండటం ప్రాణాంతక సమస్యలకు దారితీస్తుంది. అసలు మానవ శరీరం ఎంత సమయం వరకు మూత్రాన్ని నిల్వ చేసుకోగలదు ఎప్పుడు అప్రమత్తం కావాలి

మూత్రాశయ సామర్థ్యం ఎంత

మానవ మూత్రాశయానికి (బ్లాడర్) సాగే గుణం ఉంటుంది. ఇది సాధారణంగా 500 నుంచి 600 మిల్లీలీటర్ల మూత్రాన్ని నిల్వ చేసుకోగలదు. పురుషుల్లో 200 నుంచి 300 ఎంఎల్, స్త్రీలలో 250 నుంచి 350 ఎంఎల్ మూత్రం చేరగానే బ్రెయిన్‌కు సంకేతాలు వెళ్లి విసర్జన చేయాలనే భావన కలుగుతుంది. అంటే మూత్రాశయం కేవలం పావు వంతు నిండగానే మెదడు అలర్ట్ చేస్తుంది.



సాధారణంగా 400 నుంచి 500 ఎంఎల్ మూత్రం ఉత్పత్తి కావడానికి శరీరానికి 8 నుంచి 9 గంటల సమయం పడుతుంది. తప్పనిసరి పరిస్థితుల్లో ఈ సమయం వరకు శరీరానికి పెద్దగా హాని కలగదు. కానీ తాగే ద్రవాల పరిమాణాన్ని బట్టి ఈ కాలపరిమితి మారుతుంది.

రోజుకు ఎన్నిసార్లు వెళ్లడం సాధారణం

పెద్దలు రోజుకు సగటున ఆరు నుంచి ఏడు సార్లు మూత్ర విసర్జనకు వెళ్లడం ఆరోగ్యకరం. కనీసం నాలుగు నుంచి పది సార్లు వెళ్లినా దాన్ని సాధారణ పరిధిగానే పరిగణించవచ్చు. చిన్నపిల్లల మూత్రాశయ సామర్థ్యం తక్కువగా ఉండటం వల్ల వారు ఎక్కువసార్లు వెళ్తుంటారు. అయితే డయాబెటిస్, గర్భధారణ, హైబీపీ మందులు వాడేవారిలో ఈ ఫ్రీక్వెన్సీ ఎక్కువగా ఉంటుంది. తగినంత నీరు తాగకపోతే డీహైడ్రేషన్ బారినపడి మూత్రం ముదురు పసుపు రంగులోకి మారడం, తలతిరగడం వంటి లక్షణాలు కనిపిస్తాయి.

మూత్రం సరిగ్గా రాకపోతే సమస్యలేంటి

మూత్రం వస్తున్నట్లు అనిపించినా సరిగ్గా విసర్జించలేకపోవడం లేదా మంట రావడం వెనుక కిడ్నీ వైఫల్యం, యూరినరీ ట్రాక్ట్ ఇన్‌ఫెక్షన్ (యూటీఐ), ప్రోస్టేట్ గ్రంథి వాపు వంటి అంతర్గత రుగ్మతలు ఉండవచ్చు. ఇలాంటి ఇబ్బందులు 36 నుంచి 48 గంటలకు మించి కొనసాగితే వెంటనే వైద్యులను సంప్రదించాలి. పిల్లల విషయంలో రోజుకు నాలుగు కంటే తక్కువ సార్లు డైపర్లు తడిసినా లేదా రంగు మారినా జాగ్రత్త పడాలి.

ఎక్కువసేపు ఆపుకుంటే ఏం జరుగుతుంది

అరుదుగా ప్రయాణాల్లో కొద్ది గంటలు ఆపుకుంటే పెద్ద నష్టం ఉండదు. కానీ, క్రమం తప్పకుండా ఆపుకునే అలవాటు ఉంటే యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లు (యూటీఐ) దాడి చేస్తాయి. 10 గంటలు లేదా అంతకంటే ఎక్కువ సమయం ఆపుకుంటే మూత్రాశయ కండరాలు విసర్జన సమయంలో రిలాక్స్ అవ్వలేవు. దీనివల్ల యూరినరీ రిటెన్షన్ సమస్య తలెత్తుతుంది. కొందరిలో బ్లాడర్ సాగిపోయి అదుపు తప్పడం (ఇన్‌కాంటినెన్స్) జరుగుతుంది.

ప్రాణాపాయం ఉంటుందా

మూత్రం ఆపుకోవడం వల్ల చనిపోయే అవకాశాలు అత్యంత అరుదు. సాధారణంగా శరీరం తన పరిమితి దాటితే అప్రయత్నంగానే విసర్జించేస్తుంది. కానీ తీవ్రమైన నిర్లక్ష్యంతో చాలా రోజులు ఆపితే హానికర బ్యాక్టీరియా చేరి సెప్సిస్‌కు దారితీయవచ్చు. అత్యంత అరుదైన కేసుల్లో మూత్రాశయం చిట్లిపోయి ప్రాణాలకే ప్రమాదం రావచ్చు. కాబట్టి శరీర సంకేతాలను గుర్తించి, మూత్ర విసర్జన భావన కలగ్గానే ఆలస్యం చేయకుండా బయటకు వెళ్లిపోవడం శ్రేయస్కరం.

ఎనర్జీ డ్రింక్స్‌తో గుండె సమస్యలు తాజా అధ్యయనం ఏం చెబుతోంది

ఎనర్జీ డ్రింక్స్‌తో గుండె కొట్టుకునే వేగం పెరిగే అవకాశం ఉందన్న అధ్యయనం

ఎఫ్‌డీఏ డేటాబేస్‌లో 28,345 నివేదికలను విశ్లేషించిన పరిశోధకులు

ఎనర్జీ డ్రింక్స్ లేదా స్టిములెంట్స్ తాగిన వారిలో గుండె సమస్యల ప్రస్తావన

డాక్టర్లను సంప్రదించి పరిమితంగా కెఫీన్ ఉన్న డ్రింక్స్ తాగడం మేలని సూచన

అలసటగా అనిపించినప్పుడు.. నిద్రమత్తు ఆవహించినప్పుడు.. వెంటనే ఉత్సాహం రావాలంటే చాలామంది ఎనర్జీ డ్రింక్స్ వైపు చూస్తుంటారు. ముఖ్యంగా యువతలో వీటి వినియోగం పెరుగుతోంది. వ్యాయామం చేసే ముందు, రాత్రిళ్లు మేల్కొని పనిచేసేటప్పుడు వీటిని తాగడం అలవాటుగా మారింది. అయితే తక్షణ ఉత్సాహాన్నిచ్చే ఈ పానీయాలు గుండె ఆరోగ్యానికి ముప్పుగా మారవచ్చని తాజా పరిశోధన హెచ్చరిస్తోంది. వీటిలో ఉండే కెఫీన్ సహా ఇతర స్టిములెంట్స్ గుండె కొట్టుకునే వేగాన్ని పెంచడంతో పాటు తీవ్రమైన గుండె సమస్యలకు కారణమయ్యే అవకాశం ఉందని పరిశోధకులు చెబుతున్నారు.

గుండె సమస్యలతో సంబంధం

అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ (ఎఫ్‌డీఏ) భద్రతా డేటాబేస్‌లో 2017 నుంచి 2025 వరకు నమోదైన 28,345 నివేదికలను పరిశోధకులు విశ్లేషించారు. వీటిలో కెఫీన్ లేదా ఇతర స్టిములెంట్స్ ఉన్న ఎనర్జీ డ్రింక్స్, సప్లిమెంట్లకు సంబంధించినవి 854 నివేదికలు ఉన్నాయి. స్టిములెంట్స్ లేని ఇతర ఉత్పత్తులతో పోలిస్తే వీటికి సంబంధించిన నివేదికల్లో గుండె ఆగిపోవడం గురించి ప్రస్తావన 11 రెట్లు, గుండెపోటు ప్రస్తావన 4.5 రెట్లు ఎక్కువగా ఉంది. గుండె లయలో అసాధారణ మార్పులు, గుండె దడ, గుండె వేగం పెరగడం, ఛాతీ నొప్పి, స్పృహ కోల్పోవడం వంటి సమస్యల ప్రస్తావన కూడా ఎక్కువగా కనిపించింది.

యువతలోనే ఎక్కువ ప్రస్తావన

ఈ నివేదికల్లో 18 నుంచి 34 ఏళ్ల వయసున్నవారికి సంబంధించినవి సుమారు 45 శాతం ఉండటం ఆందోళన కలిగిస్తోంది. అలసట తగ్గించుకోవడానికి, వ్యాయామంలో శక్తి పెంచుకోవడానికి యువత ఎనర్జీ డ్రింక్స్, ప్రీ-వర్కౌట్ సప్లిమెంట్లను ఎక్కువగా తీసుకుంటుండటం ఇందుకు ఒక కారణం కావచ్చని పరిశోధకులు భావిస్తున్నారు. కొందరు వ్యాయామానికి ముందు వీటిని తీసుకోవడంతో పాటు ఆల్కహాల్ లేదా ఇతర డ్రింక్స్‌తో కలిపి తాగుతున్నారు.

గుండెపై ఎలా ప్రభావం చూపుతాయి

ఎనర్జీ డ్రింక్స్‌లో ఉండే కెఫీన్ కేంద్ర నాడీ వ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. దీంతో నిద్రమత్తు తగ్గి అప్రమత్తత పెరుగుతుంది. అయితే అధిక మోతాదులో తీసుకుంటే గుండె వేగం, రక్తపోటు పెరగవచ్చు. గ్వారానా, టారిన్ వంటి ఇతర పదార్థాలు కూడా కొన్ని ఉత్పత్తుల్లో ఉంటాయి. ఇవి కెఫీన్‌తో కలిసినప్పుడు గుండెపై ప్రభావం మరింత



పెరిగే అవకాశం ఉంది. సాధారణంగా ఆరోగ్యవంతులైన పెద్దలు రోజుకు 400 మిల్లీగ్రాముల వరకు కెఫీన్ తీసుకోవడం సురక్షిత పరిమితిగా పరిగణిస్తారు. అయితే ఎనర్జీ డ్రింక్ ఒక్క డబ్బాలోనే 80 నుంచి 300 మిల్లీగ్రాముల వరకు కెఫీన్ ఉండొచ్చు. కాఫీ, టీ, ఇతర సప్లిమెంట్ల ద్వారా తీసుకునే కెఫీన్‌ను కూడా లెక్కలోకి తీసుకోవాలి.

మోతాదుపై అప్రమత్తత అవసరం

ఎనర్జీ డ్రింక్స్ తీసుకున్న తర్వాత గుండె దడ, ఛాతీ నొప్పి, తల తిరగడం, గుండె వేగంగా లేదా అసాధారణంగా కొట్టుకోవడం వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకూడదు. ఛాతీ నొప్పి, స్పృహ కోల్పోవడం వంటి తీవ్రమైన లక్షణాలుంటే వెంటనే డాక్టర్లను సంప్రదించాలి. అధిక రక్తపోటు, గుండె లయ సమస్యలు ఉన్నవారు వీటికి దూరంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు. ఉత్పత్తులపై ఉండే లేబుళ్లను పరిశీలించి కెఫీన్ మోతాదును తెలుసుకోవడం మంచిది.

గాలి కాలుష్యం దెబ్బ.. అండాలు, వీర్యకణాలపైనా ప్రభావం!


కాలుష్యం హార్మోన్ల పనితీరుపై ప్రభావం చూపే అవకాశం

అధిక పీఎం2.5తో రుతుస్రావం ఆలస్యమయ్యే ముప్పు 24 శాతం ఎక్కువ

ముందస్తు మెనోపాజ్ ముప్పు 23 శాతం అధికం

థాలేట్స్ అండాశయ నిల్వ సామర్థ్యంతో సంబంధం కలిగి ఉన్నట్లు గుర్తింపు

పీఎం2.5 పెరుగుదలతో సాధారణ ఆకృతిలోని వీర్యకణాలు తగ్గే అవకాశం



నగరాల్లో పెరుగుతున్న వాయు కాలుష్యం ఊపిరితిత్తులకే కాదు.. సంతానోత్పత్తి ఆరోగ్యానికీ ముప్పుగా మారుతోందా ముఖ్యంగా ఫెర్టిలిటీ పరీక్షల్లో వచ్చే ఫలితాలపై కాలుష్యం ప్రభావం చూపిస్తోందా ఇటీవలి పరిశోధనలు ఈ ప్రశ్నలకు ఆసక్తిక రమైన సమాధానాలు చెబుతున్నాయి. గాలిలోని సూక్ష్మ ధూళి కణాలు, ప్లాస్టిక్ ఉత్పత్తుల్లో ఉండే కొన్ని రసాయనాలు హార్మోన్ల పనితీరు, అండాల నాణ్యత, వీర్యకణాల ఆరోగ్యంపై ప్రభావం చూపే అవకాశముందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. అయితే పరీక్షల్లో వచ్చే ప్రతికూల ఫలితాలకు కాలుష్యమే కారణమని నిర్ధారించలేమని నిపుణులు స్పష్టం చేస్తున్నారు.

మహిళల హార్మోన్లపై ప్రభావం

2026లో 'కమ్యూనికేషన్స్ మెడిసిన్' జర్నల్‌లో ప్రచురితమైన అధ్యయనం 1,79,972 మంది మహిళల వివరాలను విశ్లేషించింది. భారత్‌లో నిర్ణయించిన ప్రమాణం కంటే ఎక్కువగా పీఎం2.5 కాలుష్యానికి గురైన మహిళల్లో రుతుస్రావం ఆలస్యంగా ప్రారంభమయ్యే అవకాశాలు 24 శాతం ఎక్కువగా ఉన్నట్లు గుర్తించింది. అలాగే ముందుగానే మెనోపాజ్ వచ్చే ముప్పు 23 శాతం అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. అయితే ఇది పరిశీలనాత్మక అధ్యయనం మాత్రమే. కాలుష్యమే ఈ మార్పులకు కారణమని నిర్ధారించలేదు.

అండాల నాణ్యతపైనా ప్రభావం

ప్లాస్టిక్ వస్తువులు, కొన్ని వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల్లో ఉండే థాలేట్స్ హార్మోన్ల పనితీరును దెబ్బతీసే రసాయనాలుగా గుర్తింపు పొందాయి. 2024లో 245 మంది భారతీయ మహిళలపై జరిగిన అధ్యయనంలో ఈ రసాయనాలకు సంబంధించిన కొన్ని పదార్థాలు అండాశయ నిల్వ సామర్థ్యం, అండాల సేకరణ ఫలితాలతో సంబంధం కలిగి ఉన్నట్లు తేలింది. అయితే అన్ని రసాయనాల విషయంలో ఒకే తరహా ఫలితాలు కనిపించలేదు.

వీర్యకణాలపైనా ప్రభావం

కాలుష్యం పురుషుల సంతానోత్పత్తి సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంది. తైవాన్‌లో 6,475 మంది పురుషులపై 2018లో జరిగిన అధ్యయనం ప్రకారం.. పీఎం2.5 స్థాయిలు ప్రతి ఐదు మైక్రోగ్రాములు పెరిగినప్పుడు సాధారణ ఆకృతిలో ఉండే వీర్యకణాల శాతం 1.29 తగ్గినట్లు గుర్తించారు. అయితే వీర్యకణాల సంఖ్య మాత్రం పెరిగినట్లు అధ్యయనం వెల్లడించింది. అంటే కాలుష్య ప్రభావం అన్ని అంశాలపై ఒకేలా ఉండదని స్పష్టమవుతోంది.

కాలుష్యానికి దూరంగా ఉండేందుకు..

ఇంట్లో హెచ్ఈపీఏ ఫిల్టర్లు ఉన్న ఎయిర్ ప్యూరిఫయర్లు వాడటం, గాలి నాణ్యత సూచిక (ఏక్యూఐ) పరిశీలించి బయట వ్యాయామం చేయడం, అవసరమైనప్పుడు ఎన్95 మాస్కులు ధరించడం ద్వారా కాలుష్య ప్రభావాన్ని తగ్గించుకోవచ్చు. అయితే ఈ జాగ్రత్తలు పాటించడం వల్ల సంతానోత్పత్తి మెరుగవుతుందని ఇప్పటివరకు నిర్ధారణ కాలేదు.

పరీక్షల ఫలితాలే అంతిమం కాదు

వీర్యకణాల నాణ్యతలో మార్పులు కనిపిస్తే మరోసారి పరీక్ష చేయాల్సి రావచ్చు. అలాగే ఏఎంహెచ్ పరీక్ష ఫలితాలను వయసు, అల్ట్రాసౌండ్ వివరాలు, వైద్య చరిత్రతో కలిపి పరిశీలించాలి. వాహనాల పొగ, పారిశ్రామిక ధూళి, రసాయనాలకు ఎక్కువగా గురయ్యేవారు ఆ వివరాలను వైద్యులకు తెలియజేయాలి. అవసరమైతే అదనపు పరీక్షలు సూచిస్తారు. కాలుష్య ప్రభావంపై పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ.. ఒక్క పరీక్ష ఆధారంగా సంతానోత్పత్తి సామర్థ్యంపై నిర్ణయానికి రాకూడదని నిపుణులు సూచిస్తున్నారు.

నిద్రలేచాక ఎన్ని గంటల్లో టిఫిన్ చేయాలి ఆరోగ్య నిపుణులు ఏం చెబుతున్నారంటే!

అల్పాహారం ఆలస్యం చేయడం మంచిది కాదంటున్న నిపుణులు

మధ్యాహ్నం 12 తర్వాత టిఫిన్ చేయడం సమస్యలకు దారితీయొచ్చని హెచ్చరిక

జీవక్రియలపై ప్రతికూల ప్రభావం పడొచ్చని వెల్లడి

ఆకలి పెరిగే అధికంగా తినడం వల్ల బరువు పెరిగే అవకాశం

నిద్రలేచిన 1-2 గంటల్లో అల్పాహారం తింటే మంచిదని సూచన



ఉదయం నిద్రలేచిన వెంటనే పనుల్లో పడిపోతున్నారా తీరిక లేదని టిఫిన్‌ను వాయిదా వేస్తున్నారా చివరకు మధ్యాహ్నం సమయంలోనే మొదటి భోజనం చేస్తున్నారా అయితే మీ ఆహారపు అలవాట్లపై ఓసారి దృష్టి పెట్టాల్సిందే. ఎందుకంటే ఉదయం అల్పాహారం తీసుకునే సమయం కూడా ఆరోగ్యంపై ప్రభావం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. మరీ ముఖ్యంగా మధ్యాహ్నం 12 గంటలు దాటిన తర్వాత బ్రేక్‌ఫాస్ట్ చేయడం వల్ల కొన్ని ఆరోగ్య సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

ఉదయం అల్పాహారం ఎందుకు ముఖ్యం

రాత్రంతా ఆహారం తీసుకోకుండా నిద్రపోయిన తర్వాత శరీరానికి తిరిగి శక్తి అందించేది ఉదయం అల్పాహారమే. ఇది రోజువారీ జీవక్రియలు సక్రమంగా సాగేందుకు తోడ్పడుతుంది. మెదడు చురుగ్గా పనిచేయడానికి అవసరమైన శక్తి, పోషకాలు అందిస్తుంది. అందుకే నిద్రలేచిన రెండు గంటల్లోపు అల్పాహారం తీసుకోవడం మంచిదని నిపుణులు సూచిస్తున్నారు.

జీవక్రియలపై ప్రభావం

ఉదయం అల్పాహారం తీసుకోవడంలో ఎక్కువ ఆలస్యం చేస్తే శరీర జీవగడియారం దెబ్బతినే అవకాశం ఉంది. దీనివల్ల జీవక్రియల పనితీరుపై ప్రభావం పడుతుంది. ఆలస్యంగా భోజనం చేసే అలవాటు ఇన్సులిన్ నిరోధకతను పెంచవచ్చని కొన్ని అధ్యయనాలు సూచిస్తున్నాయి. ఇది మధుమేహానికి దారితీసే ప్రమాద కారకాల్లో ఒకటి.

ఆకలి సంకేతాల్లో మార్పులు

రోజూ వేర్వేరు సమయాల్లో భోజనం చేయడం వల్ల శరీరంలో ఆకలి, కడుపు నిండిన భావనకు సంబంధించిన సంకేతాలు గందరగోళానికి గురవుతాయి. దీంతో ఎప్పుడు తినాలి ఎంత తినాలి అనే విషయంలో నియంత్రణ తగ్గవచ్చు. బరువు తగ్గాలనుకునే వారికి ఇది మరింత ఇబ్బందికరంగా మారుతుంది.

బరువు పెరిగే ప్రమాదం

ఉదయం టిఫిన్ చేయకుండా ఉంటే మధ్యాహ్నం సమయానికి ఆకలి ఎక్కువవుతుంది. దీంతో అవసరానికి మించి ఆహారం తీసుకునే అవకాశం ఉంది. మధ్యలో చిరుతిళ్లు తినడం కూడా పెరుగుతుంది. ఫలితంగా శరీరంలోకి చేరే కేలరీలు అధికమై బరువు పెరిగే ప్రమాదం ఉంటుంది. రక్తంలో చక్కెర స్థాయుల్లో హెచ్చుతగ్గులు ఏర్పడి నీరసం కూడా రావచ్చు.

అల్పాహారం ఎలా ఉండాలి

నిద్రలేచిన రెండు గంటల్లోపు అల్పాహారం తీసుకోవడం మంచిది. అందులో ప్రొటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, పీచు పదార్థాలు

తిరుపతి వెళ్లే వారికి గుడ్ న్యూస్.. ప్రత్యేక రైలు నడుపుతున్న దక్షిణ మధ్య రైల్వే..!



కలియుగ వైకుంఠం తిరుమలకు నిత్యం వేలాది మంది ప్రయాణం చేస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా భక్తులు వస్తారు. తిరుపతికి రైళ్లలో వచ్చే భక్తుల సంఖ్య ఎక్కువగా ఉంటుంది. అయినప్పటికీ ఒక్కోసారి తిరుపతి వెళ్లేందుకు టికెట్లు దొరకవు. అయితే తిరుమలకు వెళ్లే భక్తులకు దక్షిణ మధ్య రైల్వే గుడ్ న్యూస్ చెప్పింది. ప్రయాణికుల రద్దీ దృష్టిలో పెట్టుకుని సికింద్రాబాద్ నుంచి తిరుపతికి ప్రత్యేక రైలు నడుపుతున్నట్లు ప్రకటించింది. ఇది వన్ వే స్పెషల్ ట్రైన్ అని వెల్లడించింది. 07099 నంబర్ గల రైలు నవంబర్ 24న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభం అవుతుంది. మరుసటి రోజు అంటే నవంబర్ 25న తిరుపతికి చేరుకుంటుంది. ఈ రైలు మంగళవారం సాయంత్రం 4 గంటల 15 నిమిషాలకు సికింద్రాబాద్ నుంచి బయల్దేరుతుంది. తిరుమలకు బుధవారం ఉదయం 6 గంటల 25 నిమిషాలకు చేరుకుంటుంది. అయితే ఇది స్పెషల్ ట్రైన్ కాబట్టి ఆలస్యమయ్యే అవకాశం ఉంటుంది. కాగా ఈ రైలు లింగంపల్లి, వికారాబాద్, రాయిచూర్, అధోని, గుంతకల్లు, గుత్తి, అనంతపురం, ధర్మవరం, కదిరి, ములకలచెరువు, మదనపల్లె రోడ్, కల్కిరి, పీలెరు, పాకాల జంక్షన్ గుండా తిరుపతికి చేరుకుంటుంది. ఈ ప్రత్యేక రైలులో చైర్ కార్, జనరల్ సెకండ్ క్లాస్ కోచులు ఉన్నాయి. తిరుపతికి వెళ్లే వారు వెంటనే బుక్ చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే కోరింది. తిరుమల శ్రీవారికి 160 కిలోల బంగారం సమర్పించనున్న భక్తుడు..! తెలంగాణలోని పలు జిల్లాల నుంచి తిరుపతి రెగ్యులర్ ట్రైన్లు నడుస్తున్నాయి. ఆదిలాబాద్ నుంచి కృష్ణా ఎక్స్ ప్రెస్, నిజామాబాద్ నుంచి రాయలసీమ ట్రైన్, కరీంనగర్ తిరుపతి వీక్లీ రెండు సార్లు ప్రత్యేక రైళ్లు నడుస్తున్నాయి. కాచిగూడ నుంచి వెంకటాద్రి ఎక్స్ ప్రెస్ నడుస్తోంది. నారాయణాద్రి, శబరి సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్, చెంగల్పట్టు ఎక్స్‌ప్రెస్ కూడా తిరుపతికి రెగ్యులర్ గా ప్రయాణం చేస్తున్నాయి. సికింద్రాబాద్ నుంచి తిరుపతికి వందే భారత్ ఎక్స్‌ప్రెస్ కూడా నడిస్తోంది. ఈ రైలు ఇది ఉదయం 6.10 గంటలకు సికింద్రాబాద్‌లో బయల్దేరి మధ్యాహ్నం 02.35 గంటలకు తిరుపతికి చేరుతుంది. 8 గంటల 25 నిమిషాల్లోనే ఇది తిరుపతికి నడుస్తుంది. సెవెన్ హిల్స్ ఎక్స్‌ప్రెస్, ఏపీ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ వారంలో మూడు రోజులు కాచిగూడ నుంచి తిరుపతికి వెళ్తున్నాయి. అలాగే దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి కూడా తిరుపతికి రైళ్లు ఉన్నాయి. విశాఖపట్నం, బెంగళూరు, చెన్నై నుంచి తిరుపతికి రైళ్లు నడుస్తున్నాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

బెంగళూరు వాసులకు అలర్ట్.. పలు ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్..!



బెంగళూరు వాసులకు మూడు రోజులు తిప్పలు కొనసాగుతున్నాయి. సోమవారం, మంగళవారం పలు ప్రాంతాల్లో పవర్ కట్ ఉంటుందని అధికారులు ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా బుధవారం పలు ప్రాంతాల్లో నీటి సరఫరా బంద్ కానుంది. టీకే హళ్లి, హరోహళ్లి, తటగుణి నీటి సరఫరా వ్యవస్థల్లో అత్యవసర మరమ్మతులు, పరికరాల మార్పిడి, నిర్వహణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో, బుధవారం నాడు నగరానికి అందే కావేరీ నీటి సరఫరా 12 గంటల పాటు నిలిచిపోయే అవకాశం ఉంది. ఈ నిర్వహణ పనుల్లో భాగంగా, కావేరీ నీటి సరఫరా పథకంలోని అన్ని దశల్లో ఉన్న పంపింగ్ స్టేషన్లు నవంబర్ 25న ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు మూసివేయనున్నారు. కావేరీ ప్రధాన నీటి సరఫరా వ్యవస్థ పరిధిలోకి వచ్చే ప్రాంతాల్లో ఈ పనులు జరుగుతాయి. నీటి సరఫరాకు అంతరాయం కలగనున్న విషయాన్ని బెంగళూరు నగరవాసులకు తెలియజేస్తూ, కావేరీ నీటి సరఫరా వ్యవస్థ సజావుగా పనిచేసేందుకు ఈ నిర్వహణ పనులు అవసరమని ఒక ప్రకటనలో పేర్కొంది. ఈ 12 గంటల పాటు నీటి సరఫరా నిలిచిపోయే సమయంలో ఇబ్బందులు కలగకుండా, తమ రోజువారీ అవసరాలకు సరిపడా నీటిని ముందుగానే నిల్వ చేసుకోవాలని నగరవాసులకు బోర్డు సూచించింది. ఈ నిర్వహణ పనుల సమయంలో ప్రజలు సహకరించాలని కోరింది. మరో పక్క ఈ రోజు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడనుంది. బెంగళూరు వాసులకు అలర్ట్.. 23, 24 తేదీల్లో 12 గంటల విద్యుత్ సరఫరా నిలిపివేత..! ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కమ్మగొండనహళ్లి, రాఘవేంద్ర బరంగయ్, లక్షీపుర, వడ్డెరహళ్లి, అబ్బిగెరె ఇండస్ట్రియల్ ఏరియా, సింగపూర్, అబ్బిగెరె, పైప్ లైన్ రోడ్, నిసర్గ బారంగే, కెంపేగౌడ బరంగయ్, కళానగర్ మెయిన్ రోడ్, కమ్మగొండనహళ్లి, విశ్వేశ్వరయ్య.వి. బరంగయ్, కువెంపు నగర్, కాశీరామ నగర్, వడ్డెరహళ్లి, సింహాద్రి బరంగయ్, నేచర్ బరంగయ్, మునిస్వామప్ప బరంగయ్, లక్కప్ప బరంగే, బాలాజీ బరంగయ్, వరదరాజస్వామి బారంగే, బ్రిగేడ్ పార్క్ సైడ్ నార్త్ అపార్ట్‌మెంట్లు, పరిసరాల్లో 6 గంటలపాటు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలగనుంది. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు వెంకటాల, పాలనహళ్లి, కత్తిగేనహళ్లి, సెంచరీ లేఅవుట్, అనంతపురం గేట్, ఎయిర్ ఫోర్స్, మారసంద్ర, శ్రీరామనహళ్లి, నేలకుంటె, హనీయూర్, చెల్లహళ్లి, కర్లాపూర్ వెంకటాల, పాలనహళ్లి, కత్తిగేనహళ్లి, రాంకి నార్త్-1, మారుతి నగర్, మరుతి నగర్, మారుతి నగర్, మారుతి నగర్, మారుతి నగర్, మారుతి నగర్, నార్త్ నార్త్-1. కత్తిగెనహళ్లి, మారుతీ నగర్, కోగిలు, పూజా మహాలక్ష్మి ఎల్/ఓ, సప్తగిరి ఎల్/ఓ, ప్రకృతి నగర్, శ్రీనివాసపూర్, అయ్యప్ప ఎన్‌క్లేవ్, ఎస్ఎన్‌హళ్లి, మైలపనహళ్లి, పరిసర ప్రాంతాల్లో 5 గంటలపాటు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నారు. మంగళవారం ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 220/66/11 కేవీ పుట్టెనహళ్లి సబ్‌స్టేషన్‌లో మరో పని జరగనుంది. దీనివల్ల హెబ్బాల్ డివిజన్‌లోని సి-7 సబ్-డివిజన్ చుట్టుపక్కల ప్రాంతాలపై ప్రభావం పడుతుంది. మారుతి సేవనగర్, జై భారత్ నగర్, ఫ్రేజర్ టౌన్, కాక్స్ టౌన్, బెన్సన్ టౌన్, రిచర్డ్స్ టౌన్, డేవిస్ రోడ్, మసీదు రోడ్, బైయప్పనహళ్లి, నాగేన పాల్య, లింగరాజపుర ఎ, హలసూరు, జీవనహళ్లి, ఆర్.కె. రోడ్, కోల్స్ రోడ్, టానరీ రోడ్, ఐ.టి.పి, చుట్టుపక్కల ప్రాంతాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 7.30 గంటల వరకు విద్యుత్ అంతరాయాలు ఏర్పడవచ్చు. మొత్తం మీద 18కి పైగా ప్రాంతాలు ప్రభావితం కానున్నాయి. నిన్న కూడా పలు ప్రాంతాల్లో పవర్ కట్ చేశారు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

స్నేహితుడి సైకిల్‌తో 10,000 ధరమ్స్ గెలుచుకున్న భారతీయుడు..!



స్నేహితుడి నుంచి అప్పుగా తీసుకున్న సైకిల్.. దాని అలంకరణ కోసం ఖర్చు చేసింది కేవలం 300 ధరమ్స్ అంటే ఇండియన్ కరెన్సీలో దాదాపు రూ.7500 . కానీ తన సృజనాత్మక ఆలోచనతో ఏకంగా అతను 10,000 ధరమ్స్(రూ.2,50,000) బహుమతిని గెలుచుకున్నాడు ఓ భారతీయ ప్రవాసి. యూఏఈ పట్ల తనకున్న అభిమానాన్ని వినూత్నంగా చాటుకున్న ఈ భారతీయుడికి దుబాయ్ రైడ్ పోటీలో అవార్డు దక్కింది. దుబాయ్ ఫిట్‌నెస్ ఛాలెంజ్‌లో భాగంగా నిర్వహించిన 'డ్రెస్ యువర్ రైడ్' పోటీలో దుబాయ్‌లోని ఓ రెస్టారెంట్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్న మోహన్ చౌహాన్ విజేతగా నిలిచాడు. 'బెస్ట్ ఓవరాల్ బైక్' విభాగంలో ఆయనకు ఈ బహుమతి వచ్చింది. విజేతలకు ఒక్కొక్కరికి ఇష్ట10,000 చొప్పున అందించారు. భారతదేశానికి వెళ్లిన తన స్నేహితుడి నుంచి సైకిల్‌ను అప్పుగా తీసుకున్న మోహన్, దానిని ఎలా అలంకరించాలనే ఆలోచన చేశాడు. ఇందుకు కొన్ని రోజులు తీసుకున్నాడు. చివరకు యూఏఈ పట్ల తన అభిమానాన్ని చాటుకునేందుకు 100 జాతీయ జెండాలతో సైకిల్‌ను అలంకరించాలని నిర్ణయించుకున్నాడు. దీని కోసం ఓ కార్పెంటర్‌తో ప్రత్యేక ఫ్రేమ్ తయారు చేయించాడు. సైకిల్‌కు రెండో సీటును అమర్చి, యూఏఈ జాతీయ రంగుల్లో బెలూన్లు, ఇతర అలంకరణలు జోడించాడు. ఇలా నాలుగు రోజులపాటు కొంత సమయం కేటాయిస్తూ సైకిల్‌ను సిద్ధం చేశాడు. ఇందుకోసం మొత్తం రూ.7,500 ఖర్చు చేసినట్లు మోహన్ తెలిపాడు. భారత్‌లో బతకాలంటే రూ. 9 కోట్లు ఉన్నా సరిపోవు.. సోషల్ మీడియాలో ఎన్నారై పోస్ట్ మీద హాట్ డిబేట్.. గత పదేళ్లకు పైగా యూఏఈలో పనిచేస్తున్న మోహన్ తన ఉద్యోగ ప్రయాణాన్ని వెయిటర్‌గా ప్రారంభించాడు. క్రమంగా ఎదుగుతూ ప్రస్తుతం దుబాయ్‌లోని ఓ రెస్టారెంట్‌లో క్యాషియర్‌గా పనిచేస్తున్నాడు. యూఏఈ తనకు ఎదుగుదలకు ఎన్నో అవకాశాలు కల్పించిందని ఆయన చెప్పాడు. ప్రస్తుతం ఖాళీ సమయాల్లో వీడియో గ్రఫీ, వీడియో ఎడిటింగ్ నేర్చుకుంటున్నట్లు పేర్కొన్నాడు. తన భార్య, మూడేళ్ల కుమార్తె ప్రస్తుతం భారత్‌లో ఉన్నారని, భవిష్యత్తులో వారిని కూడా యూఏఈకి తీసుకురావాలని ఆశిస్తున్నట్లు చెప్పాడు. ఈ పోటీలో మోహన్‌తో పాటు మరో ముగ్గురు కూడా ఇష్ట10,000 చొప్పున బహుమతులు గెలుచుకున్నారు. థాయ్‌లాండ్‌కు చెందిన తర్మియాతి సిండీ పొద్దుతిరుగుడు పువ్వు రూపంలో తన సైకిల్‌ను అలంకరించి 'మోస్ట్ క్రియేటివ్ థీమ్' విభాగంలో విజేతగా నిలిచాడు. అదేవిధంగా ప్రత్యేక బోర్డులు, ఒకే తరహా దుస్తులు, మాస్కులతో సైకిళ్లను అలంకరించిన ఓ కుటుంబం 'బెస్ట్ ఫ్యామిలీ కాస్ట్యూమ్' అవార్డును దక్కించుకుంది. 'గార్డియన్స్ ఆఫ్ ది ఎమిరేట్స్' పేరుతో పాల్గొన్న ఈ కుటుంబం తమ సైకిళ్లకు బుర్జ్ ఖలీఫా నమూనాలను కూడా జత చేశారు. దుబాయ్ రైడ్ తరహాలోనే దుబాయ్ రన్‌లోనూ ప్రత్యేక దుస్తులు, సృజనాత్మక అలంకరణలతో పాల్గొనే వారికి బహుమతులు ప్రకటించారు. మొత్తం 10 మందికి ఒక్కొక్కరికి ఇష్ట10,000 చొప్పున అందించనున్నారు. ఆసక్తి ఉన్నవారు తమ బిబ్ నంబర్లు స్పష్టంగా కనిపించేలా ఫొటోలు లేదా వీడియోలను దుబాయ్ ఫిట్‌నెస్ ఛాలెంజ్ సోషల్ మీడియా ఖాతాలకు పంపి పోటీలో పాల్గొనవచ్చు. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

ఒక్క రోజే 10 శాతం పడిపోయిన టాటా స్టీల్ స్టాక్..!



టాటా స్టీల్ స్టాక్ సోమవారం భారీగా పడిపోయింది. టాటా స్టీల్ షేరు కిందటి సెషన్‌లో రూ. 178 వద్ద ముగియగా సోమవారం రోజు 3 శాతానికిపైగా పతనంతో నేరుగా రూ. 173.70 వద్ద ఓపెన్ అయింది. ఇంట్రాడేలో 10 శాతం వరకు తగ్గి రూ. 160.50 వద్ద సెషన్ కనిష్ఠాన్ని తాకింది. టాటా స్టీల్ తన వ్యాపార పోర్ట్‌ఫోలియోలో ఒక భారీ పునర్‌వ్యవస్థీకరణకు సిద్ధమవుతున్న నేపథ్యంలో ఇలా స్టాక్ పడిపోయింది. ఈ స్టీల్ తయారీ సంస్థ బోర్డు, తన ట్యూబ్స్, పైప్స్ వ్యాపారాన్ని, అలాగే టాటా స్టీల్ కలర్స్‌లోని తన పూర్తి వాటాను అపోలో ట్యూబ్స్‌కు దాదాపు రూ. 28,000 కోట్ల విలువైన లావాదేవీల ద్వారా విక్రయించడానికి ఆమోదం తెలిపింది.ఈ ఒప్పందంలో రెండు భాగాలు ఉన్నాయి. శ్రూరా అపోలో, టాటా స్టీల్ ట్యూబ్స్, పైప్స్ వ్యాపారాన్ని రూ. 11,700 కోట్ల వరకు వెచ్చించి కొనుగోలు చేయనుంది. అలాగే, టాటా స్టీల్ కలర్స్‌లో టాటా స్టీల్‌కు ఉన్న పూర్తి 100 శాతం వాటాను రూ. 16,300 కోట్లకు కొనుగోలు చేస్తుంది. కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్ ప్రకారం, నవంబర్ 22న జరిగిన టాటా స్టీల్ బోర్డు సమావేశంలో ఈ నిర్ణయాలకు ఆమోదం లభించింది. ట్యూబ్స్, పైప్స్ వ్యాపార బదిలీ స్లమ్ప్ సేల్ పద్ధతిలో జరుగుతుంది. ఈ లావాదేవీలో జంషెడ్‌పూర్, హోసూర్, ఖోపోలి, సాహిబాబాద్‌లోని తయారీ కేంద్రాలు ఉన్నాయి. ఇందులో ఖోపోలిలోని కొన్ని కోల్డ్-రోలింగ్, సర్ఫేస్-కోటెడ్ స్టీల్ ఉత్పత్తుల తయారీ కేంద్రాలు కూడా ఉన్నాయి. ఈ వ్యాపారం 2026 ఆర్థిక సంవత్సరంలో దాదాపు రూ. 11,375 కోట్ల టర్నోవర్‌ను ఆర్జించింది. ఇది టాటా స్టీల్ ఏకీకృత టర్నోవర్‌లో 4.9 శాతంగా ఉంది. రెండో లావాదేవీలో, గతంలో టాటా బ్లూస్కోప్ స్టీల్‌గా పిలువబడిన టాటా స్టీల్ కలర్స్ సంస్థ ఉంది. ఈ కంపెనీలో టాటా స్టీల్‌కు నేరుగా 50 శాతం వాటా ఉంది. దాని పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, టాటా స్టీల్ డౌన్‌స్ట్రీమ్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ మిగిలిన 50 శాతం వాటాను కలిగి ఉంది. ప్రతిపాదిత ఒప్పందం ప్రకారం, శ్రూరా అపోలో ఈ రెండు వాటాలను రూ. 16,300 కోట్లకు కొనుగోలు చేస్తుంది. టాటా స్టీల్ కలర్స్, కలర్-కోటెడ్ స్టీల్ ఉత్పత్తులను తయారు చేస్తుంది. స్టాక్ మార్కెట్ క్లోజింగ్ బెల్.. షేర్ మార్కెట్లో రక్తపాతం.. రూ. 6 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి.. ఇది 2026 ఆర్థిక సంవత్సరంలో సుమారు రూ. 4,680 కోట్ల ఆదాయాన్ని మరియు రూ. 85 కోట్ల నికర లాభాన్ని నివేదించింది. టాటా స్టీల్ బోర్డు తీసుకున్న అమ్మకం నిర్ణయంతో స్టాక్ ఒత్తిడి కనిపించింది. ఈ ఒప్పందం రెండు కంపెనీలకు ఒక ముఖ్యమైన పరిణామాన్ని సూచిస్తుంది. టాటా స్టీల్ తన వ్యాపార పోర్ట్‌ఫోలియోను పునర్వ్యవస్థీకరించుకోవాలని చూస్తుండగా, ఏపీఎల్ అపోలో ఉక్కు ఉత్పత్తుల మార్కెట్‌లో మరింత పెద్ద స్థానాన్ని పొందనుంది. ఈ లావాదేవీలు ఒకదానికొకటి ముడిపడి ఉన్నాయి. రెండూ ఏకకాలంలో పూర్తవుతాయని భావిస్తున్నారు మరియు నియంత్రణ ఆమోదాలతో సహా సాధారణ షరతులకు లోబడి ఉంటాయి. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

26 ఏళ్ల తర్వాత మళ్లీ మార్కెట్‌లోకి రానున్న గోల్డ్ స్పాట్..!




మీలో ఎంత మందికి గోల్డ్ స్పాట్ డ్రింక్ తెలుసు..! ఒకప్పుడు ఈ డ్రింక్ చాలా ఫేమస్ కానీ ఆ తర్వాత కనుమరుగయింది. అయితే 90వ దశకంలో ఈ డ్రింక్ ఒక ఊపు ఊపింది. ఈ డ్రింక్ 26 ఏళ్ల తర్వాత మళ్లీ మార్కెట్ లోకి రాబోతుంది. 'ది జింగ్ థింగ్' అనే ట్యాగ్‌లైన్‌తో ఒకప్పుడు పిల్లలు, యువతకు ఎంతో ఇష్టమైన ఈ ఆరెంజ్ ఫిజీ డ్రింక్ వచ్చే వారమే దుకాణాల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలుస్తోంది. 1993లో పార్లే గ్రూప్ నుంచి కోకా-కోలా కొనుగోలు చేసిన గోల్డ్ స్పాట్, మారుతున్న వినియోగదారుల అభిరుచులను అందిపుచ్చుకోవడానికి, తీవ్రమవుతున్న పోటీని ఎదుర్కోవడానికి తక్కువ-చక్కెర లేదా చక్కెర-రహిత ఫార్ములేషన్‌లో తిరిగి రానుంది.ఈ వారాంతంలో భారత మాజీ క్రికెట్ జట్టు కెప్టెన్ ఎంఎస్ ధోనీ, అతని భార్య సాక్షి గోల్డ్ స్పాట్ క్యాన్‌లతో ఉన్న ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ బ్రాండ్‌ను ప్రచారం చేయడానికి ధోనీతో ఒప్పందం కుదిరిందా లేదా అనేది ఇంకా స్పష్టంగా తెలియదు. 'ది జింగ్ థింగ్', 'లివ్వా లిటిల్ హాట్, సిప్పా గోల్డ్ స్పాట్' వంటి ట్యాగ్‌లైన్‌లకు ప్రసిద్ధి చెందిన గోల్డ్ స్పాట్‌ను, కోకా-కోలా తన గ్లోబల్ ఆరెంజ్ డ్రింక్ ఫాంటాకు కోసం 2000 సంవత్సరంలో నిలిపివేసింది. కాగా.. విదేశీ యాజమాన్య నియమాలు, యాజమాన్య సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరంపై ప్రభుత్వంతో విభేదాల కారణంగా 1977లో కోకా-కోలా భారతదేశం నుంచి నిష్క్రమించిన తర్వాత పార్లే పానీయాల పోర్ట్‌ఫోలియో విస్తరించింది. ఇందులో భాగంగా 1971లో లిమ్కా, 1974లో మాజా, 1978లో థమ్స్ అప్ వంటివి ప్రారంభించాయి. బంగారం ధరలు తగ్గాయి.. పసిడి రేటు ఈ రోజు ఎంతవరకు దిగి వచ్చిందంటే.. నవంబర్ 16, సోమవారం ధరలు ఇవే.. ఈ బ్రాండ్‌లు ప్రాచుర్యం పొందాయి. 1993లో కోకా-కోలా భారతదేశానికి తిరిగి ఇండియాలోకి అడుగు పెట్టింది. కోకా కోలాకు పార్లే గోల్డ్ స్పాట్‌ను దానికి విక్రయించింది. కోకా-కోలా, థమ్స్ అప్, లిమ్కా మాజా, రిమ్ జిమ్, సిట్రాతో సహా పార్లే యొక్క ఇతర పానీయాల బ్రాండ్‌లను కూడా కొనుగోలు చేసింది. ఈ ఒప్పందం ద్వారా వినియోగదారులలో గణనీయమైన గుర్తింపు ఉన్న భారతీయ పానీయాల పోర్ట్‌ఫోలియో కోకా-కోలాకు సిద్ధంగా లభించింది. గోల్డ్ స్పాట్, ఫాంటా రెండూ ఒకే రకమైన నారింజ రుచి గల కార్బోనేటెడ్ పానీయాల విభాగంలో ఉన్నాయి. కోకా-కోలా చివరికి తన ప్రయత్నాలను, అంతర్జాతీయంగా స్థిరపడిన తన బ్రాండ్ అయిన ఫాంటాపై కేంద్రీకరించాలని నిర్ణయించుకుంది. 2000లో గోల్డ్ స్పాట్‌ను దశలవారీగా నిలిపివేసింది. . థమ్స్ అప్, లిమ్కా వంటి ఇతర పానీయాలు కోకా-కోలా ఆధ్వర్యంలోనే కొనసాగి, భారత మార్కెట్లో తమ ప్రత్యేక స్థానాలను నిలుపుకున్నాయి. సాంప్రదాయకంగా కోకా-కోలా, పెప్సికోల ఆధిపత్యంలో ఉన్న భారతదేశ కార్బోనేటెడ్ పానీయాల మార్కెట్ మరింత పోటీగా మారుతున్న తరుణంలో గోల్డ్ స్పాట్ రీ ఎంట్రీ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నారు. క్యాంపా, లాహోరీ జీరా నేతృత్వంలోని చిన్న సంస్థల సంయుక్త మార్కెట్ వాటా ఏడాది క్రితం దాదాపు 7 శాతం ఉండగా, జనవరి-సెప్టెంబర్ 2025 నాటికి దాదాపు రెట్టింపు అయి 15 శాతానికి చేరుకుంది. ఇదే కాలంలో కోకా-కోలా, పెప్సికోల సంయుక్త వాటా 93 శాతం నుంచి దాదాపు 85 శాతానికి తగ్గిపోయింది. డిస్క్లెమర్: ఈ వెబ్‌సైట్‌లోని అభిప్రాయాలు, సూచనలు పూర్తిగా వ్యక్తిగత విశ్లేషకులు లేదా ఇతర సంస్థలవి మాత్రమే. ఇవి అధికారిక అభిప్రాయాలు కాదని గమనించగలరు.మేము ఈ విషయం యొక్క ఖచ్చితత్వం, సమగ్రత లేదా విశ్వసనీయతపై ఎటువంటి హామీ ఇవ్వడం కాని, అనుమతించడం కాని బాధ్యత వహించడం జరగదు. మేము ఎలాంటి పెట్టుబడి సలహా ఇవ్వము. అలాగే ఎటువంటి సెక్యూరిటీ కొనుగోలు లేదా అమ్మకాలు ప్రోత్సహించము. ఈ వెబ్‌సైట్‌లోని కథనం పూర్తిగా సమాచారం, విద్యా ప్రయోజనాల కోసమే అందించబడుతుంది. మీరు ఏదైనా పెట్టుబడి నిర్ణయం తీసుకునే ముందు, లైసెన్స్ పొందిన ఆర్థిక సలహాదారుల సహాయం తీసుకోండి. ఈ కథనాన్ని కేవలం సమాచారంగా మాత్రమే పరిగణించండి.

డిసెంబర్ 3న బ్యాంకులు బంద్.. సమ్మెకు పిలుపునిచ్చిన ఉద్యోగ సంఘాలు..



డిసెంబర్ 3న గురువారం దేశవ్యాప్తంగా బ్యాంకులు బంద్ కానున్నాయి. ఐడీబీఐ బ్యాంకును ప్రైవేటీకరించడాన్ని వ్యతిరేకిస్తూ సమ్మెకు బ్యాంకుల యూనియన్ పిలుపునిచ్చింది. బ్యానర్ కింద అన్ని బ్యాంకుల ఉద్యోగులు, అధికారులు ఈ నిరసనల్లో పాల్గొననున్నట్లు ప్రకటించింది. బ్యాంకును విదేశీ పెట్టుబడిదారునికి విక్రయించాలని కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఉద్యోగ సంఘాలు నిరసనలు పిలుపునిచ్చాయి. దీంతో ఆ రోజు బ్యాంక్ సేవల్లో అంతరాయం కలిగే అవకాశం ఉంది. ఆ రోజు బ్యాంకుల వినియోగదారులపై ప్రభావం చూపనుంది. ప్రస్తుతం ప్రభుత్వం, ఎల్ఐసీ కలిపి ఐడీబీఐ బ్యాంకులో 94 శాతం వాటాను కలిగి ఉన్న సంగతి తెలిసిందే.60 శాతం వాటాను విదేశీ సంస్థ ఫెయిర్‌ఫాక్స్‌కు విక్రయించేందుకు ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. తద్వారా ఫెయిర్‌ఫాక్స్ ఐడీబీఐ బ్యాంకుకు ప్రమోటర్ కంపెనీగా మారే అవకాశం ఉంది. దీనిని ఐడీబీఐ బ్యాంక్ ఉద్యోగులు వ్యతిరేకిస్తుడగా.. వారికి బ్యాంకింగ్ యూనియన్లు మద్దతు ప్రకటించాయి. గతంలోనే ఐడీబీఐ బ్యాంకు ఉద్యోగులు సమ్మె చేపట్టగా.. ప్రభుత్వం పట్టించుకోలేదు. దీంతో ఇప్పుడు మరోసారి సమ్మెకు చేయనున్నారు. వారికి ఇతర బ్యాంక్ ఉద్యోగులు కూడా మద్దతు ప్రకటించాయి. ఐడీబీఐ బ్యాంకులో సుమారు రూ. 3.50 లక్షల కోట్ల మొత్తం డిపాజిట్లు ఉన్నాయి. అలాగే రూ. 2.50 లక్షల కోట్ల అడ్వాన్సులు కూడా ఉన్నాయి. ఆర్బీఐ కీలక నిర్ణయం.. 49 ఎన్బీఎఫ్సీల లైసెన్స్ రద్దు..! బ్యాంక్ మొత్తం వ్యాపారం రూ. 6 లక్షల కోట్లుగా అ



కిరణ్ అబ్బవరం కొత్త సినిమా 'రికార్డ్'.. ఫస్ట్ లుక్‌తో ఆసక్తి పెంచిన మేకర్స్!

యంగ్ హీరో కిరణ్ అబ్బవరం వరుస సినిమాలతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ప్రస్తుతం ఆయన నటించిన 'రియాలిటీ' సినిమా విడుదలకు సిద్ధమవుతుండగా, తాజాగా తన తదుపరి చిత్రాన్ని ప్రకటించారు. కిరణ్ అబ్బవరం కెరీర్‌లో 14వ సినిమాగా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి 'రికార్డ్' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. టైటిల్‌తో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్‌ను కూడా విడుదల చేయడంతో సినిమాపై ఆసక్తి పెరుగుతోంది. ఈ సినిమాకు సంబంధించిన ప్రీ లుక్ పోస్టర్‌లో స్మార్ట్‌ఫోన్‌ను చూపించి ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ క్రియేట్ చేశారు. తాజాగా విడుదలైన ఫస్ట్ లుక్‌లో రక్తం రంగులో కనిపిస్తున్న ఎర్రటి పౌర్ణమి నేపథ్యంలో ఓ గుర్రం కనిపిస్తోంది. ఈ పోస్టర్ చూస్తుంటే సినిమా ఏదో విభిన్నమైన కథాంశంతో తెరకెక్కనున్నట్లు అనిపిస్తోంది. అయితే కథ, పాత్రలు, జానర్‌కు సంబంధించిన వివరాలను మేకర్స్ ఇంకా వెల్లడించలేదు. ఈ చిత్రానికి సంబంధించి నేడు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ప్రారంభించేందుకు చిత్ర బృందం సన్నాహాలు చేస్తోంది. కిరణ్ అబ్బవరం గత సినిమాలకు భిన్నంగా ఈ ప్రాజెక్ట్ ఉండబోతుందా? అనే ఆసక్తి అభిమానుల్లో నెలకొంది. 'రికార్డ్' సినిమాను వంశీ నందిపాటి, అశోక్ బండ్రెడ్డి నిర్మిస్తున్నారు. వంశీ నందిపాటి ఎంటర్‌టైన్‌మెంట్స్, సుకుమార్ రైటింగ్స్, థీ స్టోరీస్ బ్యానర్లపై ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. వీర కొగటం దర్శకత్వం వహిస్తున్నారు. సినిమాటోగ్రఫీ బాధ్యతలను మనోజ్ రెడ్డి నిర్వహిస్తుండగా, సంగీతాన్ని జస్టిన్ ప్రభాకరన్ అందిస్తున్నారు. ప్రస్తుతం విడుదలకు సిద్ధమవుతున్న 'రియాలిటీ'తో పాటు కొత్త సినిమా 'రికార్డ్' ప్రకటనతో కిరణ్ అబ్బవరం అభిమానుల్లో ఉత్సాహం నెలకొంది. ఫస్ట్ లుక్‌లో కనిపిస్తున్న విజువల్స్, టైటిల్ వెనుక ఉన్న అర్థం, సినిమా కథ ఎలా ఉండబోతుందనే విషయాలు తెలియాలంటే మరిన్ని అప్డేట్స్ కోసం ఎదురుచూడాల్సిందే.


తొలి వీకెండ్‌లోనే రూ.101 కోట్లు.. బాక్సాఫీస్ వద్ద ధనుష్ 'ఓం' సంచలనం!



కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ నటించిన తాజా చిత్రం 'ఓం: ఆపరేషన్ మోల్ (ఓవీ: ాజూవతీఖఅశీఅ వీశీశ్రీవ)' బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకుపోతోంది. విడుదలైన తొలి వీకెండ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లను సాధించి కీలకమైన మైలురాయిని అందుకుంది. సినిమా మేకర్స్ అధికారికంగా ప్రకటించిన వివరాల ప్రకారం, తొలి మూడు రోజుల్లోనే ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా రూ.101 కోట్ల గ్రాస్ వసూళ్లను రాబట్టింది. సినిమా విడుదలైన తర్వాత మిక్స్‌డ్ నుంచి ఓ మోస్తరు రివ్యూలు వచ్చినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద మాత్రం ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభిస్తోంది. తొలి వీకెండ్ వసూళ్లతో రూ.100 కోట్ల క్లబ్‌లోకి అడుగుపెట్టడం చిత్ర బృందానికి మంచి ఊరటనిచ్చింది. ముఖ్యంగా వీకెండ్ రోజుల్లో ప్రేక్షకుల ఆదరణ సినిమాకు కలెక్షన్ల పరంగా బలాన్ని అందించింది. అయితే సోమవారం నుంచి సినిమా వసూళ్లు ఎలా ఉంటాయన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. వీకెండ్ తర్వాత సాధారణంగా కలెక్షన్లు తగ్గే అవకాశం ఉంటుంది. ఈ నేపథ్యంలో వారాంతపు వసూళ్లను నిలబెట్టుకుంటూ సినిమా బాక్సాఫీస్ వద్ద ఎలాంటి ప్రదర్శన కొనసాగిస్తుందో చూడాలి. ప్రేక్షకుల ఆదరణ, రాబోయే రోజుల్లో వసూళ్ల ట్రెండ్‌ను బట్టి సినిమా మరింత భారీ వసూళ్లు సాధించే అవకాశాలు ఉంటాయి.ఈ చిత్రంలో ధనుష్‌తో పాటు మమ్ముట్టి, సాయి పల్లవి, శ్రీలీల, ఇంద్రన్స్, నసీరుద్దీన్ షా వంటి ప్రముఖ నటులు కీలక పాత్రల్లో నటించారు. విభిన్న ప్రతిభ కలిగిన నటీనటులు ఒకే సినిమాలో భాగం కావడం సినిమాపై ముందునుంచే ఆసక్తిని పెంచింది. వండర్‌బార్ ఫిల్మ్స్, ఆర్‌టేక్ స్టూడియోస్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించాయి. సాయి అభ్యంకర్ సంగీతం అందించారు. భారీ తారాగణం, ఆసక్తికరమైన కథాంశంతో రూపొందిన ఈ చిత్రం తొలి వీకెండ్‌లోనే రూ.101 కోట్ల గ్రాస్ సాధించడంతో ఇప్పుడు బాక్సాఫీస్ వద్ద మరింత ముందుకు వెళ్తుందా? అనేది ఆసక్తిగా మారింది. ప్రస్తుతం తొలి వీకెండ్ వసూళ్లతో సత్తా చాటిన 'ఓం: ఆపరేషన్ మోల్'కు రాబోయే రోజులు కీలకంగా ఉండనున్నాయి. సోమవారం నుంచి సినిమా కలెక్షన్లు నిలకడగా కొనసాగితే, మరిన్ని బాక్సాఫీస్ రికార్డులు అందుకునే అవకాశం ఉంది.

"నాకు క్రష్ లేదు.. నా జీవితమే క్రష్ అయిపోయింది"

మీనాక్షి చౌదరి షాకింగ్ కామెంట్స్ వైరల్!



టాలీవుడ్‌లో వరుస విజయాలతో దూసుకుపోతున్న అందాల భామ మీనాక్షి చౌదరి తన సినిమాలతోనే కాకుండా, తన చలాకీ మాటలతోనూ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. 'లక్కీ భాస్కర్', 'సంక్రాంతికి వస్తున్నాం' వంటి సినిమాలతో స్టార్ హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకున్న ఈ బ్యూటీ ప్రస్తుతం నాగచైతన్య హీరోగా నటిస్తున్న 'వృషకర్మ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న మీనాక్షి.. తన క్రష్, ప్రేమ, వ్యక్తిగత జీవితం గురించి చేసిన సరదా వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. తాజా ఇంటర్వ్యూలో యాంకర్ మీనాక్షి చౌదరిని.. ప్రస్తుతం మీకు ఎవరిపైనైనా క్రష్ ఉందా? అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకు ఆమె ఏమాత్రం తడుముకోకుండా తనదైన స్టైల్‌లో సమాధానం ఇచ్చారు. నాకు ఎవరిపైనా ఎలాంటి క్రష్ లేదు.. అసలు నా జీవితమే క్రష్ అయిపోయింది" అంటూ నవ్వుతూ సమాధానమిచ్చారు. ఆమె చెప్పిన ఈ ఫన్నీ కామెంట్‌తో అక్కడున్నవారంతా నవ్వుకున్నారు. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో అభిమానులు కూడా ఆమె మాటలకు ఫన్నీ కామెంట్స్ చేస్తున్నారు. ప్రస్తుతం వరుస సినిమాలు, షూటింగ్స్, ప్రమోషన్స్‌తో బిజీగా ఉన్న మీనాక్షి చౌదరి తన వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించడం కష్టంగా మారిందనే విషయాన్ని తన మాటల ద్వారా వెల్లడించారు. కెరీర్‌పైనే ఎక్కువగా దృష్టి పెట్టినట్లు ఆమె వ్యాఖ్యలను బట్టి తెలుస్తోంది. ప్రేమలో పడటం ఎంత కష్టమో, ప్రేమించిన వ్యక్తితో విడిపోవడం లేదా బ్రేకప్ నుంచి బయటపడటం కూడా అంతే బాధాకరమైన ప్రక్రియ అని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రేమ, రిలేషన్‌షిప్స్ విషయంలో తనకున్న ఆలోచనలను సరదాగా పంచుకోవడంతో ఈ ఇంటర్వ్యూ ఇప్పుడు అభిమానుల్లో ఆసక్తిని పెంచుతోంది. నాగచైతన్య హీరోగా, కార్తీక్ వర్మ దండు దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'వృషకర్మ' సినిమాపై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. 'విరూపాక్ష' వంటి సక్సెస్‌ఫుల్ సినిమాతో గుర్తింపు తెచ్చుకున్న కార్తీక్ వర్మ దండు ఈసారి సూపర్ నేచురల్ థ్రిల్లర్ కథతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. ఈ సినిమాలో మైథాలజీ, ట్రెజర్ హంట్, సస్పెన్స్ వంటి అంశాలు ఉండనున్నట్లు ప్రచారం జరుగుతోంది. మీనాక్షి చౌదరి ఇందులో సరికొత్త పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన పోస్టర్లలో కళ్లద్దాలు ధరించి, చేతిలో మండుతున్న కాగడాతో కనిపించిన ఆమె లుక్ ప్రేక్షకుల్లో క్యూరియాసిటీ పెంచింది. ఇక 'వృషకర్మ' సినిమా ప్రమోషన్లను చిత్రబృందం వేగవంతం చేసింది. ఈ సినిమా ట్రైలర్‌ను నవంబర్ 25న నెల్లూరులో గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు సమాచారం. డిసెంబర్ 4న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు.



అందాల నిధి అదిరిపోయే లుక్.. పర్పుల్ శారీలో మైమరిపిస్తున్న ఇస్మార్ట్ బ్యూటీ

PUBLISHED AND OWNER BY LINGALA NARENDER Published at 10-1-1-/A, THRIMURTHY COLONY,PRIYADARSHINI PARK BESIDE,SAROOR NAGAR,RANGAREDDY District TELANGANA - 500035. Printed at SMILYSONLINE 6-7-48,VANASTHALIPURAM SHOPPING COMPLEX, RANGAREDDY District,TELANGANA - 500070. EDITOR LINGALA NARENDER RNI NO. : TGTEL/25/A0357 ,CELL : 9010880040